కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 04, ఫిబ్రవరి 2026 16 పేజీలు



2వ పేజీలో...

# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి

**ఒకే రోజులో జిల్లావ్యాప్తంగా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం**

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగ్రవాల్**

ఇల్లంతకుంట, ప్రభాతవార్త
అయిల్ ఫామ్ పంట సాగు ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని ఇంచార్జి కలెక్టర్

# బీ ఫాఫం

## ఆందోళనలు.. నిరసనలు


2 లో..

కరీంనగర్,ప్రభాతవార్త : ఎంకి పెళ్లి సుబ్బి సావుకు వచ్చిందంటే ఇదేనేమో..కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు నేతలకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టాయనే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి... టిక్కెట్లు ఆశించి,తమకు రాకపోవడంతో ఆశావహుల నిరసనల తో, నేతల ఇండ్లతో పాటు కార్యాలయాల ముట్టడించి టికెట్ ఆశించిన ఆశా వహులు ఆందోళన వ్యక్తం చేశారు.. జిల్లాలో ప్రధానంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 3 మున్సిపాలిటీలు హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండిలు ఉన్నాయి..


మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటిముందు పురుగుల మందు డబ్బాతో నిరసన

**నేతల ఇండ్ల ముట్టడి**

**టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపణ**

**లబోదిబోమంటున్న ఆశావహులు**

తాజాగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో నిరసనలు ఇంటి నుండి రోడ్డు మీద పడ్డ చందంగా తయారయ్యిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.అన్ని ప్రధాన పార్టీల్లో ఆశావహులు వారి నిరసన తెలుపుతూ, పార్టీలు మారుతున్నా, గొడవలు బయటకు రాకుండా చూసుకోవడంలో నేతలు కొంత సఫలమయ్యారనే చెప్పుకోవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉండి, స్థానికంగా ఎమ్మెల్యే ఉండి కూడా నిరసనలు అరికట్టడంలో ఆ పార్టీ విఫలం అయ్యిందనే ఆరోపణలు


2 లో..



# మొగిలిపేటలో.. ట్రాక్టర్ బోల్తా

**నలుగురు మృతి**

**పలువురికి తీవ్ర గాయాలు**

మల్లాపూర్,ప్రభాతవార్త:
మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన నలుగురు పసుపు రైతు కూలీలు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు మొగిలిపేట గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి గంగాధర్ మంగళవారం తన తోటలో పసుపును తవ్వి తీసేందుకు తన ట్రాక్టర్ పై 16 మంది కూలీలను తీసుకొని వెళ్ళాడు పని ముగించుకుని వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడటంతో నలుగురు పసుపు రైతు కూలీలు



2 లో..

# కాలంచెల్లిన "కల్యాణ లక్ష్మి" చెక్కులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:
కాలం చెల్లిన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి లబ్ధిదారులను పరేషాను కు గురిచేసిన ఘటన కోనరావుపేట మండలంలో చోటుచేసుకుంది. వ్యాలిడిటీ తీరిన చెక్కులను పంపిణీ చేయగా వాటిని తీసుకువెళ్లి బ్యాంక్‌లో జమచేయగా కొద్ది రోజులే గడువు ఉండటంతో ఆ చెక్కులు కాస్త చెల్లుబాటు కాలేదు. దీంతో అధికారులు తిరిగి చెక్కులను ఇచ్చే చర్యలను వేగంగా చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 20న మండలంలోని ధర్మారం గ్రామంలో పేదింటి ఆడపడుచుల వివాహాలకు చేయూతనందించేందుకు కల్యాణ లక్షి ్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న 106 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ చెక్కులు గత ఏడాది అక్టోబర్ 29న ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు చెక్కులు

**ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న వైనం**

**ఇప్పటివరకు ఆరు చెక్కులను తిరిగి ఇచ్చిన లబ్ధిదారులు**

**చెల్లని చెక్కులు ఇచ్చారంటూ లబ్ధిదారుల ఆందోళన**

**మరిన్ని బయటకు వచ్చే అవకాశం ఉందంటున్న పలువురు**

# బీ ఫ్రాఫం

## మొదటి పేజీ తరువాయి..

వినిపిస్తున్నాయి.

**జిల్లాలో బీ ఫారం రచ్చ:**

ఓ ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి స్వంత పార్టీ కార్యకర్తలే ప్రయత్నించడంతో మంగళవారం ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. మరో మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు టికెట్ ఆశించిన ఆశావహులు ఏకంగా పురుగుల మందు డబ్బా పట్టుకొని నిరసన చేపట్టారు.. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారం చెలాయిస్తున్న పార్టీల్లో జరిగిన గొడవలు సర్దుబాటు చేయటంతో బయటకు రాకుండానే దాదాపుగా సర్దుమనిగినట్లు చర్చ జరుగుతుంది. అడపాదడపా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలు అన్ని కలిపి చూస్తే, దాదాపు అన్ని పార్టీల్లో నిరసన సెగలు అధిక మొత్తంలో ఉన్నట్టు స్పష్టం అవుతుంది..జాతీయ పార్టీ మాజీ అధ్యక్షుడి ప్రచార కార్యక్రమంలో నిరసన సెగలు పెల్లుబిక్కగా, ఎక్కడికక్కడ బయటకు రాకుండా కట్టడి చేసినట్టు వినికిడి. మరో జాతీయ పార్టీ ఇంచార్జీ నాయకుడి కార్యాలయంలో జరిగిన గొడవ బయట పడకుండా విశ్వప్రయత్నాలు చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలుస్తోంది.

**టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపణలు:**

దాదాపు ప్రధాన పార్టీలు అన్నింట్లో కూడా టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే దాసరి సాగర్ అనే వ్యక్తి తాను ఉద్యమం మొదలయినప్పటి నుండి కూడా పార్టీలోనే కొనసాగుతున్నానని, తనకు టిక్కెట్ కేటాయించకుండా ఎమ్మెల్యే అన్యాయం చేశారని ఆరోపించారు. జిల్లాకు చెందని వ్యక్తిని, దాదాపు 10 కోట్లు తీసుకుని మేయర్ అభ్యర్థిగా ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు.. ఈ విధంగా నమ్ముకున వారిని సదరు నేత మోసం చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.. పార్టీ టికెట్ ఆశించిన మరో అభ్యర్థి దాసరి సుజాత భర్త ప్రభాకర్ మాట్లాడుతూ పిలిచి మరీ టిక్కెట్ ఇస్తా అని చెప్పి అన్యాయం చేశారని సదరు నేతపై ఆరోపణలు చేశారు. గత 20 రోజులుగా తాను, తన కుటుంబం పూర్తి స్థాయిలో ఎన్నికలకు సన్నద్ధంగా ఉండగా, ఆఖరి నిమిషంలో టికెట్ వేరే వారికి కేటాయించి తమకు అన్యాయం చేశారని అవేదన వ్యక్తం చేశారు.

**లబోదిబోమంటున్న ఆశావహులు:**

టిక్కెట్ల కోసం గోడ మీద పిల్లుల్లా అటూ, ఇటూ దూకుతున్న నాయకులను చూసి ఆశావహులు లబోదిబోమంటున్నారు. ఉన్నకాడ ఉండక తమ పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఆశలతో, ఖచ్చితంగా తమకే టిక్కెట్ వస్తుందనే ఆశతో కొన్ని సంవత్సరాలుగా డివిజన్,వార్డులలో ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉన్న నాయకులు, ఆశావహులు టిక్కెట్ రాకపోవడంతో నిరాశలో ఉన్నట్టు తెలుస్తుంది.కొన్ని సంవత్సరాలుగా పెట్టిన ఖర్చు గుర్తుకు వచ్చినా సరే ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని సన్నిహిత వర్గాలు చర్చించుకుంటున్నారు.. అయితే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించి బీజేపీ పార్టీ నుండి అనూప్ కి, కాంగ్రెస్ పార్టీ నుండి మెండి శ్రీలతమార్షల్ లాంటి సిట్టింగ్ కార్పొరేటర్లకు టిక్కెట్లు కేటాయించక పోవడంతో వారి వర్గాల్లో ఆందోళన నెలకొంది.. స్థానికంగా అన్ని పార్టీల నేతల మధ్య ఏదైనా రహస్య ఒప్పందం జరిగి ఉంటుందా అనే అనుమానాలు జిల్లా ప్రజల్లో వ్యక్తం అవుతుండటం గమనార్హం..

# పార్టీ టికెట్ ఇవ్వలేదని దంపతుల ఆందోళన

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటిముందు పురుగుల మందు డబ్బాతో నిరసన

**చొప్పదండి, ప్రభాతవార్త**

చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఇస్తానని తమను ఇంటికి పిలిపించి తీరా సమయానికి టికెట్ ఇవ్వలేదని ఆరోపిస్తూ చొప్పదండిపట్టణానికి



చెందిన కల్లేపల్లి మహేష్ దంపతులు ఆందోళన నిర్వహించారు గంగాధరమండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటికి ఆ దంపతులు చేరుకొని పురుగుల మందు డబ్బా పట్టుకొని తమను ఇంటికి పిలిచి టికెట్ ఇస్తానని వేరే వారికి బీఫామ్ ఇవ్వడం దళితులను అవమాన పరచడమేనని వారు పేర్కొన్నారు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని నిరసన వ్యక్తం చేశారు తీరా సమయానికి టికెట్ ఇవ్వమంటే కేటీఆర్ నుండి ఫోన్ వచ్చిందని ఒత్తిడి వచ్చిందని వేరే వారికి టికెట్ కేటాయించడం సరికాదని అన్నారు తాము పార్టీ నుండి నామినేషన్ కూడా వేసామని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు కన్నీటి పర్యంత మయ్యారు తమకు న్యాయం చేయాలని కోరారు

# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి



గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు.జిల్లావ్యాప్తంగా మంగళవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై,వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, భవిష్యత్‌లోవచ్చే ఆదాయం,తదితర అంశాలపై వివరించారు.మెగా ప్లాంటేషన్ లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాల్లో కలిపి మొత్తం 32 మంది రైతుల ద్వారా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు.ఆయిల్ పామ్ పంట సాగు ఆవశ్యకతను,అధిక దిగుబడి,లాభాలను తెలుసుకుని ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులను ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ఇక్కడి రైతులు తీసుకున్న నిర్ణయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని, మీ అనుభవాలను పక్క గ్రామాల రైతులతో పంచుకుని ఆయిల్ పామ్ పంట సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలోఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు పీఏసీఎస్ లకు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఏఓలకు,ఏఈవోలకు లక్ష్యం కేటాయించామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

ఇప్పటి వరకు 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు ఆయిల్ పామ్ పంటను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు.ఒక్కో టన్నుకు 20 వేల 456 మద్దతు ధర ప్రస్తుతం ఉందని తెలిపారు.కావున రైతులు పంట సాగుపై మక్కువ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ ఫారూక్,వ్యవసాయ అధికారులు,ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

# పీఎం సభకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

### -భద్రతా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ఈనెల 8వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో(రామప్ప కాలనీ ఎదురుగా) సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కల్లెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఎస్పి సంకీర్త్‌తో కలిసి 8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీ, పార్కింగ్, రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లును క్షుణ్ణంగా పరిశీలించారు.

# మొగిలిపేటలో ట్రాక్టర్ బోల్తా

## మొదటి పేజీ తరువాయి..

సంపంగి సాయమ్మ 35, మంగళారపు లలిత 42, రోడ్డ వైష్ణవి 13, పెద్దిరెడ్డి గంగు 45 లు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలంలోని క్షతాగాత్రులను మెట్పల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

# కాలంచెల్లిన "కల్యాణ లక్ష్మి" చెక్కులు

## మొదటి పేజీ తరువాయి..

మంజూరు కాగా అధికారులు, పాలకుల ఆలసత్వంతో పది రోజుల గడువు ముందు చెక్కులను అందజేశారు. ఆ చెక్కులను కాస్త వారివారి బ్యాంకులలో లబ్ధిదారులు సరైన సమయంలో జమ చేసినప్పటికీ డబ్బుల చెల్లింపులో జాప్యం చేయగా చెక్కుల గడువు కాస్తముగిసింది. దీంతో బ్యాంక్ అధికారులు లబ్ధిదారులకు ఫోన్ చేసి పిలిచి ఈ చెక్కులు చెల్లుబాటు కావని తీసుకువెళ్లాలని సూచించడంతో వారు లబోదిబోమన్నారు. ఈ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో జాప్యం ఎందుకు జరిగిందో అధికారులు పాలకులు చెప్పకపోవడం విశేషం.106 చెక్కులలో ఇప్పటికే మంగళ్లపల్లి 1, నిమ్మపల్లి 2,, వట్టిమల్ల 2, శివంగాలపల్లి 1 గ్రామాల నుంచి 6 చెక్కులు తహసీల్దార్ కార్యాలయానికి లబ్ధిదారులు తీసుకువచ్చారు. ఇక్కడ అధికారుల తప్పిదం ఉన్నప్పటికీ సరైన సమయంలో చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేయకపోవడంతోనే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమకాలేదని చెప్పడం కొసమెరుపు. మండలంలోని మరిన్ని కాలం తీరిన చెక్కులు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తలలుపట్టుకుంటున్నారు. ఏది ఏమైనా కాలం చెల్లిన చెక్కులు పంపిణీ చేయడంపై మండలంలో చర్చనీయంశంగా మారింది.

# సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**




దేశంలో యుజిసి తీసుకొంవచ్చిన సమానత్వ ప్రోత్సాహక కమిటీ నిబంధన అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చినస్టేను వెంటనే ఎత్తివేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు బి. నరసింహారావులు కోరారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో యుజిసి నిబంధనలపై సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయాలని కోరుతూ హ్యూమానిటీస్ బిల్డింగ్ నుండి కేయూ పరిపాలన భవనం వరకు ప్లే కార్డ్స్ పట్టుకొని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కాంపాటి పృద్వి,బి.నరసింహారావులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు కుల,మత, ఆర్థిక, లింగ వివక్షతలకు కేంద్రాలుగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వేచ్ఛాయుతమైన చదువులకు, భావ ప్రకటన స్వేచ్ఛకు, ప్రశ్నించే తత్వానికి, ప్రజాస్వామ్య పూరిత వాతావరణంలో విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు అనేక రకాల వివక్షతల నుండి కాస్తో, కూస్తో రక్షణ కల్పించేందుకు యు.జి.సి. సమానత్వ ప్రోత్సాహక కమిటీ నిబంధన అమలుకు పూనుకున్నదని తెలిపారు. కానీ కొంతమంది బిజెపి, ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అగ్రవర్ణాలు కుట్రపూరితంగా సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యాసంస్థలలో అగ్రవర్ణాలు తమ కుల ,మతోన్మాద దురహంకారపూరిత దాడులను,వివక్షతలను, అణిచివేతలను కొనసాగించే ఉద్దేశంతో "ఈక్వాలిటీ" నిబంధనను అడ్డుకుంటున్నారని తెలిపారు. దేశంలోని విద్యాసంస్థలలో 2019 నుండి 2024 వరకు 118.4 విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతలు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నప్పటికి సుప్రీంకోర్టు ఈ విషయాలను పరిగణలలోకి తీసుకోకపోవడం చాలా విచారకరమన్నారు.దేశంలో సామాజిక ,ఆర్థిక, విద్య రంగాల్లో ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాల్లోకి అడుగు పెట్టాలనుకునే దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పరిస్థితిని మరింత లోతుగా సుప్రీంకోర్టు అధ్యయనం చేసి ఇచ్చిన స్టేను ఉపసంహరించుకోవాలని కోరారు. యు జి సి నిబంధన అమలు పట్ల బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి అజయ్, బి. బాలకృష్ణ, వి. కావ్య, నాయకులు గణేష్, నాగరాజు, చందు, లోకేష్, శ్రీకాంత్, సింధు, సుస్మిత, శైలజ, పూజ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ ఎదుట వివాహిత ఆత్మాహత్యాయత్నం

## -అరగంట పాటు రోడ్డుపై హల్‌చల్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :**

మూడుముళ్ళు వేసి ఆలిగా అంగీకరించి కొద్ది రోజులు కాపురం చేసిన తరువాత మరింత అదనపు కట్నం తేవాలంటూ అష్టకష్టల పాలు చేసిన భర్త, ఆయన కుటుంబసభ్యులు తనను చాలా కాలంగా కాపురానికి తీసుకుపోవడం లేదంటూ వివాహిత మహిళ, ఆమె కుటుంబసభ్యులు పోలీసు స్టేషన్ ఎదుట రోడ్డుపై ఆత్మాహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ పోలీసు స్టేషన్ ఎదుట మంగళవారం జరిగింది. పూర్తి వివరాలలోకి వెళితే … జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తిగారం గ్రామానికి చెందిన గంద్రకోట జంపయ్య, మహలక్ష్మి దంపతుల కుమార్తె పావనికి హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుంచపు అరవింద్‌తో రెండేళ్ళ క్రితం వివాహం అయ్యింది. పెండ్లి అయిన కొద్ది రోజున నుంచే భర్త అరవింద్, ఆయన కుటుంబసభ్యులు అదనపు కట్నం కోసం మరింత వేధింపులకు గురిచేయడం మొదలు పెట్టారని, ఈ సంఘటనపై గతంలోనే హుజురాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు పట్టించుకోకపోవడంతో ఈ రోజు న్యాయం చేయాలంటూ పోలీసు స్టేషన్‌కు వచ్చినట్లు బాధితులు తెలిపారు. కొద్ది రోజుల క్రితం పెద్దమనుషుల సమక్షంలో జరిగిన పంచాయతీలో ఇద్దరు విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారని, సెటిల్‌మెంట్ కింద బాధితురాలు పావనికి రూ.9లక్షలు భర్త ఇచ్చేందుకు అంగీకరించినట్లు కుటుంబీకులు తెలిపారు. గత కొద్ది నెలలుగా పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన తల్లిదండ్రులతో కలిసి పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి ఆత్మహత్య చేసుకుంటానని రోధిస్తూ రోడ్డుపై పడుకోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన పోలీసులు ఆమెను రోడ్డుపై నుంచి స్టేషన్‌లోకి తీసుకుని వెళ్ళారు. ఈ ఘటన హుజురాబాద్ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.








## పాము కాటుకు గురుకుల విద్యార్థిని

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో విద్యనభ్యసిస్తున్న అశ్మిత అనే విద్యార్థిని పాము కాటుకు గురైన ఘటన



సంచలనంగా మారింది. కళాశాల ప్రాంగణంలో బట్టలు ఆరవేస్తుండగా ఉండగా అశ్మిత చేతిపై ఒక్కసారిగా పాము దాడి చేయగా.. తీవ్ర అస్వస్థతకు గురైంది. గమనించిన కళాశాల సిబ్బంది వెంటనే స్పందించి స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు ప్రథమ చికిత్స చేసి బాలికను పరిశీలించి మెరుగైన వైద్యం కోసం వెంటనే 108 అంబులెన్సులో మహబూబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గురుకులంలోని తోటి విద్యార్థినులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కళాశాలలో పరిసరాల పరిశుభ్రత మరియు అధ్యాపకుల, అధికారుల పర్యవేక్షణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# లింగాపూర్‌లో మెగా లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు మాదిగ యువతకు వరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

అంతర్గాం మండలం లింగాపూర్‌లో మెగా లెదర్ ఇండస్ట్రీని వెంటనే ఏర్పాటు చేయాలని, ఇది ఈ ప్రాంతంలోని వెయ్యి మంది మాదిగ, మాదిగ ఉపకులాల యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించే ఒక గొప్ప వరమని మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 132, 134లో 25 సంవత్సరాల క్రితమే లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు సన్నాహాలు జరిగినా, కొంతమంది రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్ల అది అటకెక్కిందని ఆరేపల్లి రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ చొరవతో భూమి కేటాయింపు పత్రాలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆ భూమిలో పదిమంది కోసం చేపల చెరువు నిర్మించాలని చూడటం కుట్రపూరితమని ఆయన ఆరోపించారు. "పదిమంది కోసం చేపల చెరువు కాదు.. వెయ్యి మందికి ఉపాధినిచ్చే లెదర్ ఇండస్ట్రీ కావాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి భూములు కబ్జా కాకుండా చూడాలని విన్నవించినట్లు తెలిపారు. ఇండస్ట్రీ ఏర్పాటయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, సీనియర్ దళిత నాయకులు గజ్జల స్వామి, దేవేందర్ నాగెల్లి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి..

**మానకొండూరు, ప్రభాతవార్త:**

మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల స్వప్న అనే రైతు మహిళ కు చెందిన పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మహిళ స్వప్న రోజులాగే తన పాడి ఆవును పశువుల పాకంలో కట్టేసినారు. పశువుల పాకంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లకు ప్రమాదవశాత్తు ఆవుకు తాకడంతో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ. 80 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. స్వప్న భర్త శ్రీనివాస్ ఇటీవలే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.



## ద్విచక్ర వాహనం రోడ్డు కిందకు పడిపోగా వ్యక్తి మృతి.

**ఓదెల,ప్రభాతవార్త:**

ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన సాతూరి సందీప్ తండ్రి పేరు మొండయ్య వయసు 31 అను వ్యక్తి పెద్దపల్లిలోని ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో పనిచేస్తుంటాడు ఉద్యోగరీత్యా ప్రతిరోజు ఉదయం తన ద్విచక్ర వాహనంపై పెద్దపల్లికి వెళ్లి తిరిగి సాయంత్రం కొలనూరు ఇంటికి వచ్చేవాడు అదేవిధంగా తేదీ 02022026 ఉదయం 8 గంటల ప్రాంతంలో పెద్దపల్లికి డ్యూటీ కి వెళ్లాడని రాత్రి 7 గంటల ప్రాంతంలో తన తండ్రి ఫోన్ చేయగా ఇంటికి వస్తున్నాను అని చెప్పాడని కానీ రాత్రి 10 గంటల వరకు కూడా ఇంటికి రాకపోయేసరికి ఫిర్యాది ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తలేదు మంగళవారం ఉదయం 5:00 సమయంలో పాకాల సత్యనారాయణరెడ్డి, సాతురి రవి అనే వారు ఫిర్యాదుకు ఫోన్ చేసి కొలనూరు శివారులోని మూలసాల ఉప్పరపల్లి సర్కిల్ రోడ్డుకి దగ్గరలో గల జంగా ఇంద్రారెడ్డి పొలం వద్ద మృతుడు వాహనంతో సహా రోడ్డుపై నుంచి రోడ్డు కింది వైపుకు వెళ్లి పడిపోగా రక్త గాయాలు అయ్యి చనిపోయినాడు అని చెప్పగా వెళ్లి చూసేసరికి చనిపోయి ఉన్నాడని మృతుని తండ్రి సాతురి మొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలి

## పశు వైద్య శిబిరం.

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లి, అలాగే హరిపురం గ్రామాలలో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ప్రత్యేక పసువు వైద్య శిబిరాన్ని నిర్వహించినారు పిట్టల ఎల్లయ్య పల్లి లో పశువులకు చూడి పరీక్షలు చేసి దూడలకు నట్టల నివారణ మందులు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు హరిపురం గ్రామంలో పశువులకు గర్భ కోశ చికిత్స, చర్మ వ్యాధులు, నట్టల నివారణకు, గాలికుంటు వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేసి లబ్బి స్కిన్ వ్యాధి నివారణ చర్యలు చేపట్టారు పిట్టల ఎల్లయ్య పల్లెలో సర్పంచ్ పిట్టల రవికుమార్, పశు వైద్యాధికారి మల్లేశం, డాక్టర్ అరుణ, డాక్టర్ సుమన్ ,డాక్టర్ ప్రశాంత్ ,జె వివో ఆగ్నేష్ గోపాలమిత్ర మహేష్ ,నాగరాజు పరిపురంలో సర్పంచ్ గారవేణి విజయ నాగరాజు యాదవ్, డాక్టర్ రాధాకృష్ణ రావు, డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ స్వాతి, డాక్టర్ సునీత, గోపాలమిత్ర భూపతి ప్రవీణ్ తో పాటు పాలకోన సభ్యులు తదితరులు పాల్గొన్నారు




**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: HS 283 OF 2025**

**BETWEEN:-**
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager.
**...DISPUTANT**

**and**

MR.B.MARUTHI & OTHERS
**...OPPONENT**

1. MR.BALE MARUTHI, S/O LATE BALE BHOOMAIAH, DOB:10/05/1992, W/AS: SENIOR ASSISTANT, EMP.CODE:1552553, O/O MUNICIPAL COUNCIL-JAGTIAL, NEAR OLD BUS STAND, JAGTIAL-505327. R/O H.NO:3-4-201, CHINTHAKUNTAWADA, JAGTIAL, JAGTIAL DISTRICT-505327.
2. MRS.BALE KALA, W/O LATE BALE LACHAIAH, D/O SUNKAPAKA HANUMANTHU, DOB:05/04/1975, W/AS: PUBLIC HEALTH WORKER, EMP.CODE:1545379, O/O MUNICIPAL COUNCIL-JAGTIAL, NEAR OLD BUS STAND, JAGTIAL-505327. R/O H.NO.3-4-197, CHINTHAKUNTA WADA, JAGTIAL, JAGTIAL DISTRICT-505327.
3. MR.BALE ASHOK, S/O BALE HANMANTHU, DOB:11/03/1978, W/AS:JUNIOR ASSISTANT, EMP.CODE:1545313, O/O MUNICIPAL COUNCIL-JAGTIAL, NEAR OLD BUS STAND, JAGTIAL-505327. R/O H.NO.3-4-211, CHINTHAKUNTA WADA, JAGTIAL, JAGTIAL DISTRICT-505327.
4. MR.BADUGU PRASAD, S/O BADUGU RAJAIAH, DOB:10/06/1980, W/AS: REVENUE OFFICER (SPL), EMP.CODE:1549344. O/O MUNICIPAL COUNCIL-JAGTIAL, NEAR OLD BUS STAND, JAGTIAL, JAGTIAL DISTRICT-505327. R/O H.NO.3-4-113/1, CHINTHAKUNTA WADA, JAGTIAL, JAGTIAL DISTRICT-505327.
5. MRS.BALE GANGA RAJU, W/O LATE BALE BHOOMAIAH, DOB:01/01/1970, OCC: PENSIONER, R/O H.NO.3-4-201, CHINTAKUNTA WADA, JAGTIAL, JAGTIAL DISTRICT-505327.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.8,34,982-00 (Rupees Eight lakhs thirty four thousand nine hundred and eighty two Only) same posted to 27-02-2026 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 3.00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**

**R.CHAKARDHAR,**
ADVOCATE
.NO:6-1-295/1,
PADMARAO NAGAR, SECUNDERABAD.




# బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత

కోరుట్ల ప్రభాతవార్త

కోరుట్ల పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ-ఫారాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు, పేద, యువత, మహిళల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వంటి పథకాలు బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 75 శాతం మంది యువతకే అవకాశం కల్పించామని తెలిపారు. యువతలో



ఉన్న ఉత్సాహం, నూతన ఆలోచనలు, అభివృద్ధిపై ఉన్న దృఢ సంకల్పంతో కోరుట్ల పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో యువతకు పెద్దపీట వేసినట్టు చెప్పారు. యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా స్థానిక సమస్యలపై చురుకైన స్పందన ఉంటుందని, పారదర్శక పాలనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు అండగా నిలుస్తుందని, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడమే పార్టీ విధానమని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. రానున్న రోజుల్లో కోరుట్ల పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా, అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే కోరుట్ల మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొన్నారు..

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

### 40 మంది అభ్యర్థుల వితర బరిలో 150 మంది

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలోని 33 వార్డులకు మొత్తం 190 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్ల వితరణలో భాగంగా 34 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, కాంగ్రెస్ పార్టీ నుంచి 16, బీజేపీ నుంచి 8, స్వతంత్ర అభ్యర్థులు 6, బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇప్పటివరకు మొత్తం 40 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా, ప్రస్తుతం 150 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా కోరుట్ల పట్టణంలో 33 వార్డులకు గాను 30,604 మంది పురుషులు, 32,901 మంది మహిళలు, 2 ఇతరులతో కలుపుకొని మొత్తం 63,507 మంది ఓటర్లు ఉన్నారు.

## 50శాతంపై సబ్సిడీ ప్లాస్టిక్ బాక్సులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

పండ్లు, కూరగాయలు, పూలు రవాణా చేయడానికి ఉపయోగపడే ప్లాస్టిక్ బాక్సులు 50శాతం సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని అగ్రికల్చర్ ఏవో నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక రైతుకు గరిష్టంగా ఒక ఎకరానికి 40 పెట్టెలు ఇవ్వబడునని, ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, పాస్పోర్టు సైజ్ ఫోటో ,ఒక్కో పెట్టెకు రూ. 168.50 చొప్పున డిహెచ్ఎస్ఓ జగిత్యాల పేరు మీద డిడి తీసి ఉద్యాన కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్టారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ వెంకటేశ్వర స్వామి సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 నుండి మార్చి 5తేదీ వరకు తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా జగిత్యాల జిల్లా కేంద్రంలో 20 అడుగుల కలియుగ వెంకటేశ్వర స్వామి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన (ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కరీంనగర్ రోడ్,) లో కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి అందజేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి సమితి సభ్యులు.

## ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి 'సీఎం కప' క్రీడలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి 'సీఎం కప' ఆటల పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి తహసిల్దార్ దండిగ రాజయ్య, ఎంపీడీవో కె. శ్రీనివాస్, అప్పన్నపేట గ్రామ సర్పంచ్ అరె సంతోష్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తోందని, విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పురుషోత్తం, స్కూల్ హెచఎం శ్రీనివాస్, పెద్దపల్లి ఆరఐ శ్రీనివాస్, అప్పన్నపేట గ్రామ కార్యదర్శి శ్రీలత, డాక్టర్ వేల్పుల సురేందర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పీఈటీ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఇద్దరు నిందితులకు ఏడాది జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళపై దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల కోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి2021 మే 23న జగిత్యాల పట్టణ పరిధిలోని గోవిందుపల్లిలో శివరాత్రి గంగమ్మ అనే మహిళపై అదే గ్రామానికి చెందిన సాయిలు, లక్ష్మయ్య అకారణంగా గొడవకు దిగారు. బాధితురాలిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, మట్టి పెళ్లలతో దాడి చేసి గాయపరిచారు. అడ్డువచ్చిన ఆమె కుమారుడు నవీన్‌పై కూడా నిందితులు దాడికి తెగబడ్డారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ పూర్తి చేసినజగిత్యాల మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్కర్ సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితులు సాయిలు, లక్ష్మయ్యలకు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు, ఒక్కొక్కరికి 200 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## మంథని మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ ప్రగాఢ సంతాపం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చందుపట్ల రామ్ రెడ్డి మరణం పట్ల మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్!!జి. రాజేశం గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్ రెడ్డి మృతి హృదయ విదారకమని, మంథని ప్రాంతం ఒక గొప్ప ప్రజా నాయకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ మాట్లాడుతూ, చందుపట్ల రామ్ రెడ్డి ప్రజాసేవనే పరమావధిగా జీవించారని కొనియాడారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. నిరాడంబరత, నిబద్ధత, ప్రజల పట్ల అంకితభావం ఆయన వ్యక్తిత్వానికి ఆభరణాలని, అవే ఆయన్ని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయని పేర్కొన్నారు. రామ్ రెడ్డితో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని రాజేశం గౌడ్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తాము ఇరువురం కలిసి పనిచేసిన రోజుల్లో ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న స్పష్టత, నిర్ణయాత్మకత, అందరినీ సమన్వయం చేసుకునే తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి అని తెలిపారు. ఆయన మరణం మంథని ప్రజలకే కాకుండా రాజకీయ రంగానికి తీరని లోటు అని అభివర్ణించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ఈ కష్టసమయంలో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

భీమారం, ప్రభాతవార్త :

అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలోని కమ్మరిపేట మల్లన్న ఆలయంలో మల్లన్న కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామి సన్నిధిలో స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించుకొని, యాదవ కులబాంధవుల సమక్షంలో రాష్ట్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరమార్లు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీసులతో యాదవులు విద్య, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న యాదవులు ఐక్యంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బినవేని ముకేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, రాచర్ల హనుమాండ్లు యాదవ్, యువజన విభాగం జనరల్ సెక్రటరీ కుంభం మహేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు అదే లక్ష్మీ‌మరాజం, మండల అధ్యక్షులు రెబ్బాస్ మల్లన్న యాదవ్, మేడిపల్లి మండల అధ్యక్షులు అదే రమేష్ యాదవ్, జిల్లా సలహాదారు రత్నాకర్ యాదవ్, బొడ్డు బక్కన్న, మండల యూత్ అధ్యక్షులు పంచాతీ మహేష్ యాదవ్, యాదవ కులబాంధవులు పాల్గొన్నారు.



# మంథని రాజకీయ ధ్రువతార అస్తమయం

- సామాన్య రైతు బిడ్డ నుండి శాసనసభ వరకు..
- చందుపట్ల రాంరెడ్డి ప్రస్థానం ముగింపు
- మృత్యువును జయించిన ధీశాలి,మాస్ లీడర్ ఇక లేరు..
- విషాదంలో ఖమ్మంపల్లి గ్రామం

ముత్తారం, ప్రభాతవార్త:





మంథని నియోజకవర్గ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు చందు పట్ల రాంరెడ్డి (80) కన్ను మూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియగానే మంథని ప్రాంతమంతా శోక సంద్రంలో మునిగిపోయింది. ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టి, మృత్యువును సైతం ఎదిరించిన ఒక అసాధారణ నేత ప్రయాణం ముగియడంతో నియోజకవర్గం ఒక పెద్ద దిక్కును కోల్పోయింది. ఖమ్మంపల్లి నుంచి అసెంబ్లీ వరకు.. అప్రతిహత పయనంముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో 1947లో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రాంరెడ్డి, చిన్నతనం నుంచే ప్రజా సమస్యల పట్ల అవగాహన పెంచుకున్నారు.సర్పంచ్ నుండి ప్రస్థానం: తన స్వగ్రామమైన ఖమ్మంపల్లికి సుదీర్ఘ కాలం సర్పంచ్‌గా సేవలు అందించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు. ఆ తర్వాత ముత్తారం మండల ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ స్థాయిలో బలమైన నాయకుడిగా ఎదిగారు.1994 చారిత్రాత్మక విజయం: తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర పోషించిన ఆయన, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి దిగ్గజ నాయకుడు, స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావుపై సంచలన విజయం సాధించి రాష్ట్ర రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచారు. 1999 వరకు ఎమ్మెల్యేగా మంథని అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించారు.

### మృత్యుంజయుడు.. ధైర్యానికి నిలువుటద్దం

రాంరెడ్డి గారి పేరు చెప్పగానే అందరికీ గుర్తొచ్చేది ఆయన ధైర్యం. నియోజకవర్గంలో నక్సలైట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న కాలంలో ఆయన ఎక్కడా వెనకడుగు వేయలేదు. అరెంద వెంకటాపూర్ క్రాస్ రోడ్డు వద్ద నక్సలైట్లు ఆయన కారుపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఘటనలో, బుల్లెట్లు ఆయన కారును తాకినప్పటికీ తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. మృత్యువు అంచుల వరకు వెళ్లి వచ్చినప్పటికీ, ఆయన బెదరకుండా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల కోసం పోరాడారు. అందుకే ఆయనను మంథని ప్రజలు మృత్యుంజయుడు" అని పిలుచుకుంటారు.

### రాజకీయ పయనం నివాళులు

టీడీపీలో సుదీర్ఘ కాలం పనిచేసిన అనంతరం, తెలంగాణ ఉద్యమ కాలంలో బీఆర్ఎస్‌లో చేరి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన బీజేపీలో కొనసాగుతూ తన కుమారుడు చందుపట్ల సునీల్ రెడ్డి (బీజేపీ నాయకులు) తో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆయన మరణం మంథని రాజకీయ రంగంలో ఒక శకాన్ని ముగించింది. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు రాంరెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నారు.

### నేడు అంతిమ యాత్ర

మాజీ శాసనసభ్యులు చందుపట్ల రాంరెడ్డి పార్థివ దేహం ఫిబ్రవరి 4వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి, అదేరోజు రాత్రి 9 గంటలకు మంథనిలోని వారి స్వగృహానికి చేరుకుంటుంది. అనంతరం ఫిబ్రవరి 5వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు మంథని నుండి అంతిమ యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్ర సూరయ్యపల్లి, కాకర్లపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాల మీదుగా సాగి, చివరగా సీతంపేట (సీతంపల్లి) లోని వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించబడతాయి.

## శివరాత్రి జాతరకు భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

వేములవాడ, ప్రభాతవార్త:

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. భక్తులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేస్తున్న ర్యాంప్, క్యూలైన్లు, లడ్డూ కౌంటర్లు, పార్కింగ్, వసతి సౌకర్యాలను ఆయన తనిఖీ చేశారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని పూజలు చేసిన అదనపు కలెక్టర్‌కు ఆలయ ఈఓ ఎల్.రమాదేవి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈలు శాంతయ్య, వరప్రసాద్, డిఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జగిత్యాల నియోజకవర్గ స్థాయి 'సీఎం కప్' క్రీడల షెడ్యూల్ ఖరారు

**ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు పోటీలు**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. జగిత్యాల పట్టణంలోని ఎం.ఆర్.సి.భవనంలో ఎం.ఈ.ఓ చంద్రకళఅధ్యక్షతన మంగళవారం జగిత్యాల నియోజకవర్గ మండల కన్వీనర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోటీల తేదీలను అధికారికంగా ఖరారు చేశారు.ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ చంద్రకళ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 5నబాలికలకు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ 6వ తేదీన బాలురకు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ ,7వ తేదీ బాల బాలికలకు అథ్లెటిక్స్ 9న చెస్,షటిల్,క్యారమ్స్,హ్యాండ్ బాల్‌తో పాటు ఇతర క్రీడలు,నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కన్వీనర్లు,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీల విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## గౌడ కమ్యూనిటీ హాల్, హాస్టల్ కోసం స్థలం కేటాయించాలి : ఎమ్మెల్యేకు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్, విద్యార్థి వసతి గృహం (హాస్టల్) నిర్మాణం కోసం రాఘవాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం.1072 లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని గౌడ సంఘాల ఐక్య వేదిక నాయకులు కోరారు. ఈ మేరకు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో దాదాపు 80 వేల మంది గౌడ కులస్తులు ఉన్నారని, సరైన కమ్యూనిటీ హాల్ లేక శుభకార్యాలకు, సమావేశాలకు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే విద్యార్థుల కోసం హాస్టల్ సౌకర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రిటైర్డ్ రాజమౌళి గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, సింగం సత్తయ్య గౌడ్, మల్యాల రాంచంద్రం గౌడ్, పడాల కొమురయ్య గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, పడాల సతీష్ గౌడ్, అంజి గౌడ్, గుర్రం సదయ్య గౌడ్, కుమార్ గౌడ్, మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, నాగుల రాజేశం గౌడ్, పాకాల రాజయ్య గౌడ్, తోడేటి మురళి గౌడ్, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, బాలసాని చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడి కేసు

**ఇద్దరు వ్యక్తుల రిమాండ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లయోలా కోచింగ్ సెంటర్‌లో ఉపాధ్యాయుడిపై దాడి చేసిన కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ ఎస్సై కే. రమేష్ తెలిపారు. జనవరి 31న కోచింగ్ సెంటర్లో బోధన చేస్తున్న ఆకుల సదానందం అనే ఉపాధ్యాయునిపై, అక్కడి విద్యార్థి, అతని బంధువులు కలిసి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై వివారణ చేపట్టిన పోలీసులు, మంగళవారం ఇద్దరు నిందితులను పట్టుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మిగతా నిందితులపై తదుపరి విచారణ తర్వాత చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడి పై అవగాహన

ప్రభాతవార్త కోనరావుపేట:



విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఎలా అధిగమించాలి అనే అంశంపై విద్యార్థులకు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ మంగళవారం అవగాహన కల్పించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో నీ విద్యార్థులకు మానసిక ఒత్తిడి పై పలు సూచనలు ఇచ్చారు అంతేకాకుండా మానసిక ఆరోగ్యం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు వివరించారు వైద్యాధికారి వేణుమాధవ్ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి సిహెచ్ఓ బాలచందర్ తదితరులు ఉన్నారు.

## గీత కార్మికుల మధ్య సరిహద్దు వివాదం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నిమ్మపల్లి వట్టిమల్ల గ్రామాల మధ్యలో ఈత వనం కోసం రెండు గ్రామాల గీత కార్మికుల మధ్య సరిహద్దు వివాదం తలెత్తింది. వట్టిమల్ల గీత కార్మికులు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ కు పిర్యాదు చేశారు. గత కొన్నేళ్లుగా నిమ్మపెల్లి వట్టిమల్ల శివారులోని మూలవాగు కింద ఈత చెట్లను నిమ్మ పెల్లి గీత కార్మికులు కల్లు గీస్తూ ఉపాధి పొందుతున్నారు. అయితే మా సరిహద్దులో ఉన్నాయంటూ వటిమల్ల గీత కార్మికులు ఆరోపించడంతో వివాదం తలెత్తింది. మంగళవారం ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఇరువురు గ్రామాల గీత కార్మికులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి హద్దులను సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గీత కార్మికులు గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## రీ సర్వే చేసి న్యాయం చేయాలి

రామగిరి, ప్రభాతవార్త

రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లబ్ధిదారుల ఎంపికలో అన్యాయం జరిగిందని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మంథని ఆర్డీవో సురేష్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చందనాపూర్ గ్రామంలో ప్యాకేజీ లిస్టులో పలువురి పేర్లు మిస్ అయ్యాయని, దీనివల్ల అసలైన లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే గ్రామంలో రీ సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎస్పీ రుత్విక్ సాయికి మహాశివరాత్రి జాతర ఆహ్వానం


వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రావాల్సిందిగా వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయికి అధికారికంగా ఆహ్వానం అందింది. మంగళవారం ఆలయ ఈఓ ఎల్.రమాదేవి పోలీస్ కార్యాలయంలో ఎఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎఎస్పీకి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చి, స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయంపై రైతులకు అవగాహన

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పీజేటీఏయూ సబ్‌స్క్రిప్షన్, వ్యవసాయ వీడియోల వినియోగం, వ్యవసాయ శాఖ వాట్సాప్ చానల్ ద్వారా సమాచార ప్రసారం, యూరియా సరైన వినియోగంపై అవగాహన కల్పించారు. సహజ వ్యవసాయ సూత్రాలతో సమగ్ర వ్యవసాయం, యాసంగి వరి పంటలో పురుగులు మరియు వ్యాధుల యాజమాన్యం, సుస్థిర వ్యవసాయంలో నానో ఎరువుల వినియోగం, రైతు రిజిస్ట్రీ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో శాస్త్రవేత్తల పరస్పర చర్చ సందర్భంగా రైతుల సూచనలు, అభిప్రాయాలు సేకరించారు. పూడూర్ రైతు వంగపల్లి కమలాకర్ రెడ్డి తేనెటీగల పెంపకం అంశంపై శాస్త్రవేత్తలతో చర్చించగా, వెలుమల రాంరెడ్డి జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని గౌరవ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలత, తేజస్విని, గ్రీష్మ, రాజేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,వ్యవసాయ విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# జెండా మోసిన కార్యకర్తలకు టికెట్లు దక్కలేదు

కష్ట కాలంలో పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలకు అన్యాయం జరగవద్దు
కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత.
గుర్తు ఏదైనా కార్యకర్తల కోసం ప్రచారం చేస్తా
నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా..
రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా పనిచేయడమే నా తప్పా..
బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తో చర్చించి జాబితా రూపొందించడం ఏమిటి..
నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణ, గల కార్యకర్తగా పార్టీ కోసం పని చేస్తున్న
మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి..



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ జెండామోసి కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు మున్సిపల్ కౌన్సిలర్ టికెట్ రాకపోవడం ఏమిటని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం పై మండిపడ్డాడు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జగిత్యాలకు వచ్చిన మిత్రుడు ఎంతటి వారైనా పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని అన్నారు..నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ తో అనుబంధం ఉంది అని నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఒడిదుడుకులు చూసిన. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు.జగిత్యాల లో 2019 మినహా అన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది అన్నారు.ప్రవాహానికి ఎదురీత లో కూడా జగిత్యాల రాయికల్ మున్సిపల్ లో కార్యకర్తలు పట్టుదలతో పోటీ చెసి, కాంగ్రెస్ పార్టీ కి అండగా నిల్చున్నారు వారికి ఇప్పుడు అన్యాయం జరిగింది అన్నారు.టీ ఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలం పోరాటం చేసినం కానీ వారే ఇప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం ఉన్నారు ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీ లో 50 వార్డుల్లో కనీసం 40 గెలుపొందుతాం.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.. కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు..టిక్కెట్లు ఆశించడం తప్పు కాదు అన్నారుకాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసి, కాంగ్రెస్ జెండా మోసిన వారి పేర్లను ప్రతిపాదించాం వారి పేర్లు మొత్తం పక్క కట్టడం సమంజసమేన అన్నారుఅభ్యర్థులు ఎవరైనా.. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికే టిక్కెట్లు ఇవ్వాలని కోరుకున్న కానీ అలాంటిదే జరగలేదు అన్నారుఉత్తమ్ కుమార్ రెడ్డి కి జాబితా అందజేసిన కానీ వారికే టికెట్లు రాకపోవడం బాధాకరమన్నారుకాంగ్రెయు పార్టీ నిబద్ధత గా రాజకీయ పార్టీ.. రాహుల్ గాంధీ ఆలోచన కు అనుగుణంగా.. రాజ్యంగా నిబంధనలు కు అనుగుణంగా కొనసాగుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారుజగిత్యాల ఎమ్మెల్యే.. బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే.. పార్టీ ఫిరాయింపు చట్టం కింద నోటీసు ఇవ్వగా.. స్పీకర్ కు తాను బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని అఫిడవిట్ ఇచ్చారు అందరికీ తెలిసిందే కదా అన్నారుఇటీవల ఎమ్మెల్యే సంజయ్ గాంధీ భవన్ కు రావడం పై నిలదీసిన తెలిపిన అధిష్టానం ఎందుకు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారుబీ ఆర్ ఎస్ ఎ మె ్మ ల్యే న ు కూర్చోబెట్టుకొని మున్సిపల్ ఎన్నికల టికెట్ల పై చర్చించడం ఏమిటి..క్రమశిక్షణ ఎవరు ఉల్లంఘిస్తున్నారు. తెలుపాలని పేర్కొన్నారుదేశం అంతా రాజ్యంగ పరిరక్షణ పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు కానీ జగిత్యాలలో దానికి విరుద్ధంగా నడుస్తుంది అన్నారుఐదేళ్లు శాసన మండలిలో ఒంటరిగా పోరాటం చేసిన అందరికీ తెలియదా అన్నారుబీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తో చర్చించి జాబితా రూపొందించడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారి గతి ఏమి కావాలి కార్యకర్తలు పార్టీని నమ్ముకుని జీవితాలు ద్వారపోసి ఆర్థికంగా నష్టపోయి కాలం నష్టపోయి కుటుంబాన్ని నష్టపోయి న కార్యకర్తలు రోడ్డుపైన పడితే దీనికి బాధ్యులుఎవరని పేర్కొన్నారుపదేళ్లు కష్టపడిన కార్యకర్తల తినే కాడి పళ్ళెం లాకెళ్ళితే ఎంత ఆవేదన ఉంటది అర్థం చేసుకోవాలని పేర్కొన్నారుఫైనల్ జాబితా..చేర్పులు మార్పులు ఏమిటి..పార్టీ లో ఏం జరుగుతోంది అర్థం కావడం లేదు అన్నారుమున్సిపల్ అధికారులు ప్రకటిస్తే గానీ ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి అనేది తెలిసేలా లేదు అన్నారు.క్రమశిక్షణ గల కార్యకర్తగా రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా మాట్లాడటమే నేను చేసిన తప్పా అది తప్పయితే నాకు శిక్ష విధించండి నా కార్యకర్తలు శిక్ష విధించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డాడుఎవరు క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నారు.ఎన్నికల్లో జెండా మోసిన వారికి అవకాశం ఇస్తామనీ మీరే చెప్పారు కదా ఇలా మోసం చేయడం ఏమిటని పేర్కొన్నారు దశాబ్ద కాలంగా పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తల కు వలసవాదులకు.. అవకాశ వాదులకు జరుగుతున్న పోటీ ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులు కాపాడాల్సిన బాధ్యత నా పై ఉంది వారికోసం ఎంతకైనా తెగిస్తానని పేర్కొన్నారుఅఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్ ఇక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించాలి.. గతంలో లిఖిత పూర్వకముగా లేఖ కూడా రాసిన ఇప్పటికైనా గుర్తించాలని పేర్కొన్నారుపార్టీ కోసం పనిచేసినా వారీ అవకాశాలను కాజేస్తే సహించేది ఎలా అన్నారుజీవితంలో ఒక్కసారి కూడా కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారికి బీ ఫారం ఇచ్చారు అది స్థానం లో ఏమి జరుగుతుందో తెలియడం లేదన్నారుకాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు ఏం కావాలి వారి పరిస్థితి ఏమిటో అధిష్టానమే తెలుపాలని పేర్కొన్నారురాయికల్లో ఏకాభిప్రాయంతో జాబితా ఇస్తే..సగానికి పైగా కాంగ్రెస్ జెండా పట్టని వారికి బీ ఫారం ఇస్తే, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బరి లో నుండి ఉపసంహరించుకున్నారు అన్నారు.నేను. చేసిన తప్పు ఏందీ.. పాపం ఏమిటి..తెలంగాణ ఉద్యమ సమయంలో రెండుసార్లు పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ గల కేసీఆర్ పై రెండు సార్లు పోటీ చేసిన అష్ట కష్టాలు పడినందుకు ఇదే నా ఇచ్చేది గౌరవం అన్నారు.నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తున్న తెలియదా మీకు అన్నారూ గాంధీ భవన్ లో మున్సిపల్ ఎనికలపై చర్చించే అంతర్గత సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొనడం పై నేను ప్రశ్నించడమే తప్పు అయితే నా పై చర్య తీసుకోండి కార్యకర్తలపై చర్యలు తీసుకోవడం ఏమిటి అని పేర్కొన్నారు నేను ప్రతిపాదించిన జాబితా పై అభ్యంతరం ఉంటే కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రకటించాలి కదా మీకు తెలియదా అన్నారుఫైనల్ జాబితాలో పేర్లు ప్రకటించిన వారి పేర్లు మార్చడం ఏమిటి ఇంత గోరంగా ఉంటదా అన్నారుపార్టీ ఆలోచన విధానాన్ని.. సిద్ధాంతాన్ని ఎవరు అతి క్రమిస్తున్నారు అందరు గమనిస్తున్నారు అన్నారుదేశంలో రాహుల్ గాంధీ జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అంటూ పని చేస్తుంటే.. ఇక్కడ ఏం జరుగుతుంది తెలియడం లేదు అన్నారుకాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి అండగా నిలవడం నా బాధ్యత అవునా కాదా అన్నారు.కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారి కోసం ప్రజల్లోకి వెళ్లాల, వలస వాదులకు అనుగుణంగా ప్రచారం చేయాల..అని అన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా అన్నారు నిజమైన కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తాను అన్నారు 2014 లో కాంగ్రెసు నుండి ఎన్నికైన యాదయ్య బీ ఆర్. ఎస్ లో చేరితే కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడిగా శసన సభ లో చర్చ లేవనెత్తడంతోపాటు.. గవర్నర్ ఫిర్యాదు కూడా చేసినం అని గుర్తు చేశారు.ఎమ్మెల్యే సంజయ్ స్పీకర్ కు ఇచ్చిన అఫిడవిట్లో తాను బీ ఆర్ ఎస్ పార్టీ మారలేదు..అని పేర్కొన్నారు.కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం అఖిల భారత నాయకులు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్, భూపాల్ అశోక్ రాజేందర్ రాధా కిషన్ కొండ జగన్ దుర్గయ్య సురేందర్ రాము నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపికి శ్రీరామ్ శివ రాజీనామా



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శివ పార్టీ సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 20వ వార్డులో పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం చాలా కృషి చేశానని కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసానని తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్ కు పంపినట్లు ఆయన తెలిపారు.

## మెట్పల్లి ప్రభుత్వాసుపత్రిలో పరామర్శ

**మల్లాపూర్,ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే సంజయ్ గాయపడిన వారికి వెంటనే చికిత్సలు ప్రారంభించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డాక్టర్లకు వివరించాడు

## ఘనంగా శ్రీ బీర్పూర్ లక్ష్మి నరసింహస్వామి వనమహోత్సవం

**ప్రభాతవార్త బీర్పూర్:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం రోజున స్వామివారి వనమహోత్స వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వనమహోత్స వం కార్యక్రమంలో స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని వనవిహారానికి తీసుకొని వెళ్లడం జరిగింది. వనవిహారానికి స్వామివారు వివాహమాడిన చెంచు లక్ష్మిని తీసుకొని వెళ్లి వనంలో గజవాహనంపై విహరిస్తూ విశ్రాంతి వనాది కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు భక్తులందరికీ సమాజంలో వనాలు ప్రకృతి చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పుతూ, చెట్టును నాటి చెట్టును పూజిస్తూ వనదేవతను పూజించి వనవిహారంగా ఉంచి నరసింహస్వామి వారు గుట్ట పైకి విచ్చేయడం జరుగుతుంది. స్వామివారి వనవిహార కార్యక్రమం ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోషాచర్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యులు, సంజయ్ ఆచార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అటవీశాఖ అధికారులు వన సంరక్షణ ప్రకృతి ప్రాముఖ్యతను చెట్ల రక్షణను గురించి వివరించారు వృక్షో రక్షతి రక్షితః వృక్షాలే జీవనికి మనుగడ అని ప్రకృతిని దేవుని రూపంలో పూజించడం వాటి రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రకృతిని కాపాడుకుంటేనే జీవరాశికి మనుగడ ఉంటుందని ప్రకృతి రక్షిస్తేనే మానవులకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ శ్రీనివాస్,ధర్మపురి రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్, రెనవేసన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ జితేందర్ మరియు సెక్షన్ ఆఫీసర్ గంగారం, ప్రకాష్, బీట్ ఆఫీసర్లు , కిరణ్, ప్రకాష్, నవీన్,శ్రీనివాస్ మరియు దేవస్థానం కమిటీ సభ్యులు యశోద రమేష్, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, ఎనగంటి సతీష్, శెట్పల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ యూ . రాఘు, ఆఆలయ సిబ్బంది, మరియు వివిధ గ్రామాల ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి శ్యామ్ టిఆర్ఎస్ పార్టీకి మంగళవారం రాజీనామాచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శ్యామ్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పదవ వార్డుకు బిఆర్ఎస్ టికెట్ ఆశించిన నాకు పార్టీలోని దడిదల శ్రావణ్ రావు తో పాటు మరికొంతమంది కలిసి టికెట్ ఇవ్వకుండా చేశారని ఆరోపించారు. 17 ఏళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీ కోసం ఎల్లప్పుడూ నమ్మకంగా పని చేశానని, నమ్మక ద్రోహం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కేటీఆర్ ఆదేశాల మేరకు ఇతర జిల్లాలోకి వెళ్లి ప్రచారాలు నిర్వహించిన, పార్టీ కోసం క్రమశిక్షగా పనిచేసిన పార్టీ గుర్తింపు లేదని రాజీనామా చేశానన్నారు . చిన్న బోనాలలోని వ్యక్తి వల్ల పార్టీలో తడి గుడ్డతో గొంతు కోసినట్లు చేశారని అన్నారు . పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు.







## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో ఆశీర్వదించండి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

సిరిసిల్ల పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కోరారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వివరాలను జిల్లా అధ్యక్షుడు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సిరిసిల్ల నేత కార్మికు నిరంతర పని అందించేలా నాణ్యమైన చీరల ఉత్పత్తి సిరిసిల్లకు ప్రభుత్వం అందించిందన్నారు. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.1 వార్డు ఎలుక తిరుపతి ,2 వార్డు బత్తుల కవిత, 3 వార్డు కాముని వనిత ,4 వార్డు సుల్తానా , 5 వార్డు యెల్లె హేమలత , 6 వార్డు నల్ల ఉమ , 7 వార్డు వేముల రవి, 8 వార్డు బడుగు జయశ్రీ 9 చెన్నమనేని కీర్తి , 10 వార్డు చల్ల పద్మ, 11 వార్డు భీమనాథిని రవీందర్ , 12 వార్డు సూరా నిర్మల, 13 వార్డు భోగ వెంకటేశం,14 వార్డు వెంగళ లీల, 15 వార్డు అకునూరి దీపిక , 16 వార్డు గుజ్జే తారా , 17 వార్డు రాపెల్లి కళ్యాణ్ , 18 వార్డు రేణుక , 19



బొద్దుల శ్రీనివాస్ , 20 వార్డు ఎప్పపుల లక్ష్మణ్ , 21 వార్డు స్వర్గం సాగర్ ,22 వార్డు లింగంపల్లి గంగరాజు, 23 వార్డు ఆడపు చంద్రకళ, 24 వార్డు అడెపు వెంకట స్వామి , 25 వార్డు రవి కుమార్ , 26 వార్డు చిప్పా పెంటయ్య , 27 అంజుమారా బేగం , 28 వార్డు మాసం లక్ష్మి ్మ , 29 వార్డు బూట్ల లత , 30 వార్డు దుంపేటి లాస్య , 31 వార్డు బుర్లా సరోజన , 32 వార్డు కూరపాటి శ్రీశైలం , 33 వార్డు స్వర్గం రాజు, 34 వార్డు మార్గం మంజుల , 35 వార్డు దుబాల వెంకటేష్ , 36 వార్డు జగిత్యాల మమత , 37 వార్డు సామల రోజా , 38 వార్డు గోరెంట్ల లలిత, 39 వార్డు చితికేన విజయం ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజ్, మ్యాన ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్యాట్ పరీక్షల్లో 67 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



క్యాట్ పరీక్ష ఫలితాలలో సిరిసిల్ల శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి తెలిపారు. ఏ జీఎం మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లను అందజేశారు. 420 మంది విద్యార్థులకు108 మంది విద్యార్థులు క్యాట్ పరీక్షకు ఎంపికయ్యారన్నారు. 67 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్ ,మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాంబాబు , గాజుల గణేష్,, సిహెచ్ రవీందర్, ఒలంపిక్ ఇంచార్జ్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు .

## సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీ గడువులోగా పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లుల యజమానులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లుల వారీగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గడువులోగా పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు నిబంధనల ప్రకారం సీఎంఆర్‌ను సమయానికి డెలివరీ చేయాలని సూచించారు. నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఖరీఫ్ 202425 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి ఈనెల 16వ చివరి తేదీ లోగా, రబీ 202425 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి



అప్పగించడానికి ఈనెల 28 చివరి తేదీ అని వెల్లడించారు. జిల్లాకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయడం మిల్లర్లు బాధ్యతగా భావించాలని సూచించారు. గత అనుభాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే సీజన్ లో లక్ష్యాన్ని సమర్థవంతంగా చేరుకునేలా ముందుచూపుతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాబాయి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత,

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లను మంగళవారం పంపిణీ చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ హెచ్ పి కార్యాలయం ఆవరణలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపడమే లక్ష ్యంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో 60 గ్యాస్ కనెక్షన్లు ఆయా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, హెచ్ పి ఏజెన్సీ నిర్వాహకులు దేవదాస్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు పత్తి స్వామి రాజ్, డాక్టర్ సత్యనారాయణ, కిషన్ రావు, మోహన్, సత్యనారాయణ, శ్రవణ్ యాదవ్, దేవేందర్ యాదవ్, తిరుపతి ఎల్లం రాజులతో పాటు రాకేష్ లతోపాటు పలువురు నాయకులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడిని నివారిద్దాం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

రాబోవు వేసవి కాలంలో మంచినీటి ఎద్దడిని నివారించుటకు చర్యలు చేపట్టాలని డిపిఓ షర్ఫుద్దీన్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయములో మంగళవారం సర్పంచులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు మంచినీటి యెద్దడిని ఎదుర్కొనుటకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలోఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడ కి సీఎం రేవంత్ రెడ్డి రాక



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం మిర్యాలగూడ పట్టణానికి రానున్నారు. ఈ నెల 11న రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు కార్పొరేషన్లకు జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోరుతూ చేపట్టిన ప్రచారాన్ని మిర్యాలగూడ నుంచి ఆయన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో 20 ఎకరాల్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తుండగా, మంగళవారం బహిరంగ సభ ఏర్పాట్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్, అచ్చం పేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పర్యవేక్షి ంచారు. సీ ఎం రేవంత్ రెడ్డి మొదటి సారి మిర్యాలగూడ కు వస్తుండడం పట్ల బారీ స్థాయిలో జన సమీకరణకు కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి రావాలని ఎమ్మెల్యే కోరారు.

## బిజెపి పార్టీకి మాజీ కౌన్సిలర్ రాజీనామా

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: బిజెపి పార్టీ మాజీ కౌన్సిలర్ బోలగం నాగరాజ్ మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బొలగం నాగరాజు మాట్లాడుతూ పదవ వార్డు కౌన్సిలర్ గా పార్టీ టికెట్ అడిగిన ఇవ్వలేదన్నారు. జిల్లా నాయకులు కావాలని నాకు టికెట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు పనిచేసిన తగిన గుర్తింపు లేదని అన్నారు. పార్టీ సిద్ధాంతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా నాయకులు తుంగలో తొక్కుతున్నారని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉపాధిహామీ

- ◆ఒక్కో ఇంటికి 90 రోజుల పని
- ◆స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్డి నిర్మాణం
- ◆పీఎం గ్రామీణ్ ఆవాస్ యోజన ద్వారా రూ. 1.20 లక్షలు
- ◆రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ..3.40వేలు



ప్రభాతవార్త కోనరావుపేట:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణఉపాధిహామీ పథకం స్వచ్ఛ భారత్ మిషన్, పీఎం గ్రామీణ్ ఆవాస్ యోజన పథకాలను అనుసందా నం చేసింది. వాటి ద్వారా ఒక్కో ఇంటికి ఒక లక్షా 60 వేల రూపాయలు సమకూరితే, రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 40 వేల రూపాయల బిల్లులను మూడు దశల్లో చెల్లిస్తున్నది. పదేళ్ల నిరీక్షణ తర్వాత పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారు. 2003లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రక టిచిన విషయం తెలిసింది. మొదటి విడతలోసొంతంగా స్థలం ఉన్న వారిని గుర్తించి ఇళ్లు మంజూరు దేశారు. ఒక్కో అసెంబ్లీ నియోజవర్గానికి ప్రభు త్వం 3 వేల చొప్పున ఇళ్లను మంజూరు ఇచ్చింది అందులో భాగంగా కొనరావుపేట మండలంలో మండలానికి 562 ఇళ్లను కేటాయించగా, ఇందుకు 448 ఇల్లులు లబ్ధిదారులు నిర్మాణం చేసుకుంటున్నారు ఇందులో నిర్ణీత సమయంలో పనులు ప్రారంబించని ఇళ్లను రద్దు చేశారు. మిగిలిన ఇళ్ల పను లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. ఈ డబ్బులను బేస్మెంట్, రూఫ్ రెవె ల్స్, ఫ్లాట్ లెవెల్ పూర్తయిన తర్వాత చెల్లిస్తామన ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రధాన మంత్రిగ్రామీణ్ ఆవాస్ యోజన, పట్టణ ఆవాస్ యోజన పథ కాలను అమలు చేస్తున్న నేపథ్యంలో పథకాలతో పాటు గ్రామీణ ఉపాది హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాలను అనుసంధానం చేసింది.

### ◗ జాబ్ కార్డులు జారీ

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కో ఇంటికి ఉపాధి హామీ పథకం ద్వారా 90 పని దినాలను కల్పించింది. ఈ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు జాబ్ కార్డులు లేని వారికి జాబ్ కార్డులను జారీ చేస్తున్నారు. ఉపాధిహామీ పథకం గరిష్టంగా ఇచ్చే కూలీ 307 రూపాయలు ఈ పథకం ద్వారా 90 రోజులకు గాను ఇందిరమ్మ ఇంటికి 39630 రూపాయలు, వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణా నికి స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 12 వేల రూపాయలు చెల్లిస్తున్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన పథకం ద్వారా లక్షా 20 వేల రూపాయలు చెల్లిస్తున్నా రు మిగతా 3 లక్షల 40వేల రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు కొందరు జాబ్ కార్డులు ఆలస్యం వలన ఉపాధి హామీ డబ్బులు అందలేదు మండలంలో ఇప్పటివరకు 85 ఇళ్లకు మాత్రమే ఉపాధి హామీ డబ్బులు మంజూరయ్యాయి ఒక్కొక్క ఇల్లుకు 27000 మాత్రమే మంజూరయ్యాయి కానీ ప్రభుత్వం ప్రకటించిన డబ్బులకంటే ఉపాధి హామీలు తక్కువ డబ్బులు అందుతున్నాయి పని దినాల వేతనం తగ్గించి ఇస్తున్నారు అని లబ్ధిదారులు వాపోతున్నారుకొన్ని నిర్మాణం పూర్తి అయిన ఇప్పటివరకు డబ్బులు అందలేదు ఇప్పటికైనా ప్రభుత్వం లబ్ధిదారులకు ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు అందించాలని ప్రభుత్వానీ లబ్ధిదారులు కోరుతున్నారు

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 94.39 శాతం మంది విద్యార్థుల హాజరు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు 94. 39 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ కన్వీనర్ బొప్పరాతి నారాయణ గారు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ విభాగంలో 884 మంది విద్యార్థులకు గాను 862 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 22 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారన్నారు.. ఒకేషనల్ విభాగంలో 560 మంది విద్యార్థులకు గాను 501 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని 59 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.. మొత్తంగా 1444 మంది విద్యార్థులకు గాను 1363 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 81 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని, దీంతో 94.39 శాతం హాజరు నమోదయిందన్నారు.. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్ పరీక్షల్లో జనరల్ విభాగంలో 724 మంది విద్యార్థులకు గాను 722 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు.. ఒకేషనల్ విభాగంలో 516 మంది విద్యార్థులకు గాను 476 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 40 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని తెలిపారు.. మొత్తంగా 1240 మంది విద్యార్థులకు గాను 1198 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని 42 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని దీంతో 96.61శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు..

## ఘనంగా శ్రీ బీర్పూర్ లక్ష్మి నరసింహస్వామి

# వనమహోత్సవం కార్యక్రమం



ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున స్వామివారి వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవం కార్యక్రమంలో స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని వనవిహారానికి తీసుకొని వెళ్లడం జరిగింది. వనవిహారానికి స్వామివారు వివాహమాడిన చెంచు లక్ష్మిని తీసుకొని వెళ్లి వనంలో గజవాహనంపై విహరిస్తూ విశ్రాంతి వనాది కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు భక్తులందరికీ సమాజంలో వనాలు ప్రకృతి చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పుతూ, చెట్టును నాటి చెట్టును పూజిస్తూ వనదేవతను పూజించి వనవిహారంగా ఉంచి నరసింహస్వామి వారు గుట్ట పైకి విచ్చేయడం జరుగుతుంది. స్వామివారి వనవిహార కార్యక్రమం ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోషాచర్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యులు, సంజయ్ ఆచార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అటవీశాఖ అధికారులు వన సంరక్షణ ప్రకృతి ప్రాముఖ్యతను చెట్ల రక్షణను గురించి వివరించారు వృక్షో రక్షతి రక్షితః వృక్షాలే జీవనికి మనుగడ అని ప్రకృతిని దేవుని రూపంలో పూజించడం వాటి రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రకృతిని కాపాడుకుంటేనే జీవరాశికి మనుగడ ఉంటుందని ప్రకృతి రక్షిస్తేనే మానవులకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ శ్రీనివాస్, ధర్మపురి రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్, రెనవేసన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ జితేందర్ మరియు సెక్షన్ ఆఫీసర్ గంగారం, ప్రకాష్, బీట్ ఆఫీసర్లు , కిరణ్, ప్రకాష్, నవీన్, శ్రీనివాస్ మరియు దేవస్థానం కమిటీ సభ్యులు యశోద రమేష్, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, ఎనగంటి సతీష్, శెట్పల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ యూ .రాఘు, ఆఆలయ సిబ్బంది, మరియు వివిధ గ్రామాల ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గ్రామీణ ప్రతిభకు వేదికగా సీఎం కప్

### -తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎస్ఐ సందీప్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ 2వ ఎడిషన్ ఎంపిక క్రీడా పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో బహుమతి ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించగా, తహసిల్దార్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలోనూ క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఐ సందీప్ కుమార్‌తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. కబడ్డీ పురుషుల విభాగంలో సూరంపేట ప్రథమ, నాచుపల్లి ద్వితీయ స్థానం సాధించగా, మహిళల విభాగంలో సూరంపేట ప్రథమ, తిరుమలాపూర్ ద్వితీయ స్థానాలు పొందాయి. వాలీబాల్ బాలుర విభాగంలో హిమ్మత్ రావుపేట ప్రథమ, నమిలికొండ ద్వితీయ, బాలికల విభాగంలో నమిలికొండ ప్రథమ, పూడూరు ద్వితీయ స్థానాలు సాధించాయి. ఖో ఖో బాలుర విభాగంలో కొడిమ్యాల ప్రథమ, నాచుపల్లి ద్వితీయ, బాలికల విభాగంలో నాచుపల్లి ప్రథమ, కొడిమ్యాల ద్వితీయ స్థానాలు దక్కించుకున్నాయి. చెస్ బాలుర విభాగంలో కొడిమ్యాలకి చెందిన గౌతం కృష్ణ ప్రథమ, నాచుపల్లికి చెందిన సుశాంత్ ద్వితీయ స్థానం సాధించారు. అథ్లెటిక్స్‌లో బాలుర విభాగంలో నాచుపల్లి, బాలికల విభాగంలో నమిలికొండ ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేంద్ర, ఎస్‌జీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్, మండల కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, అనుప్ రెడ్డి, మల్లయ్య, ఎండ్రికాయల శ్రీనివాస్, సీఆర్‌పీ చందు తదితరులు పాల్గొన్నారు.

## భాజపాలో సీనియర్లకు దక్కని టిక్కెట్లు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల భారతీయ జనతా పార్టీ చెందిన సీనియర్ నాయకులకు కూడా బి ఫామ్స్ పంపిణిలో అన్యాయం జరిగింది. నామినేషన్ వేసి బి ఫారం కోసం ఎదురుచూస్తున్న దాదాపు పదిమంది సీనియర్లకు బీఫారాలు దక్కపోడంతో అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న పార్టీ సీనియర్ నాయకుడు ఎ సి ఎస్ రాజు తో పాటు లింగంపేట శ్రీనివాస్, కిషోర్ సింగ్, పులి శ్రీధర్, నరేందర్, కుక్కల ధర్మేందర్, ముద్దం రాము లకు పార్టీ బి పామ్స్ వస్తాయని ఆశించినప్పటికీ అధిష్టానం మొండిచేయి చూపింది. జగిత్యాల మున్సిపాలిటీకి పోటీ చేస్తున్న అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసేందుకు అధిష్టానం గెలుపోటమిలపై నిర్వహించిన సర్వేల కారణంగానే వారికి టికెట్లు కేటాయించలేదని ప్రచారం జరుగుతోంది. జగిత్యాల ఏబీవీపీ విద్యార్థి నాయకునిగానే కాకుండా దాదాపు 40 ఏళ్ల బిజెపి సీనియర్ నాయకునిగా ఉన్న ఏ సి ఎస్ రాజు కు కూడా టిక్కెట్ దక్కకపోవడంపై ఆ పార్టీకి చెందిన నేతల నుండి అధిష్టానం తీరుపై ఆగ్రహం వ్యక్తం అవుతుంది. 26 వార్డ్ కు చెందిన ఓ యువ నాయకుడు పార్టీ టికెట్ దక్కకపోవడంతో ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకుల ఎదుట తన గోడు వెళ్ళబోసుకున్న కనికరించలేదని తెలిసింది. అయితే క్రమశిక్షణ గల భారతీయ జనతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా..? లేక తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేస్తారనేది సదరు అభ్యర్థులైతే ఇప్పటి వరకు ప్రకటించలేదు.

# హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నాం..ప్రణవ్..

### అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన ప్రణవ్. గెలుపే మన లక్ష్యం.

హుజురాబాద్ /జమ్మికుంట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను కొనసాగించామనీ దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి,వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉచిత బస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు అందజేశామని ఈ పథకాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండొద్దని,గట్టిగా కష్టపడి విజయతీరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.

**హుజూరాబాద్ మున్సిపాలిటీ బరిలో 143 మంది అభ్యర్థులు...**ఈ నెల 11న జరిగే హుజూరాబాద్ మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో... 33 మంది ఉప సంహరణ చేసుకున్నారు...మంగళవారం ఉపసంహరణల తర్వాత 143 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల సహాయ అధికారి సయ్యద్ ముసాబ్ అహ్మద్ తెలిపారు...బి ఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్, బి ఎస్ పి, ఇతర రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తంగా 143 మంది పోటీ పడుతున్నట్లు వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు ఆయన తెలిపారు...





## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి బాధాకరం

మంథని ప్రభాతవార్త ;

మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతిపై ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 1970లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా కొనసాగుతూనే ఎంపీపీగా ఎన్నికయ్యారని, అటు తర్వాత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావును ఓడించి ఎమ్మెల్యేగా విజయం సాధించారన్నారు. ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. పేదల, రైతుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న రాంరెడ్డి ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. చందుపట్ల రాంరెడ్డి మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని, ఆయన కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త ;



మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులనుద్దేశించి అన్నారు. మంగళవారం రాజగృహాలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలు అనేక రకాలుగా దగా పడ్డారని, మార్పు పేరుతో రాష్ట్రాన్ని అదోగతి పాలుచేశారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా మున్సిపాలిటీ అభివృద్ధిని రెండేళ్ల కాలంగా నిర్లక్ష్యం వహిస్తూ శిలాఫలకాలకే పరిమితమాయ్యాడని విమర్శించారు. మంథని మున్సిపల్ పీఠంపై టిఆర్ఎస్ జెండా ఎగిరితేనే అభివృద్ధి సాధ్యమని మంథని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు . ఆ విశ్వాసాన్ని ఓటుగా మార్చుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. బుధవారం గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, 13 వార్డుల అభ్యర్థులతో పాటు ఆయా వార్డుల ఇంచార్జులు పాల్గొన్నారు.

## ముత్తారంలో సిఎం కప్ పోటీలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో సిఎం కప్ పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సురేష్ హాజరై వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ



కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపికనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహక బహుమతులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే చొరవలో భాగంగా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స మిషన్ పదవ తరగత కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను స్థానిక సర్పంచ్ బంగారు రమేష్ ఉపసర్పంచ్ గోలి సుధాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బంగారు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను పెంపొందించడాని కి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులకు గణనీయమైన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర టాపర్ కు రూ .5 లక్షలు. రెండవ స్థానానికి రూ.3లక్షలు. ప్రతి జిల్లా టాపర్కు రూ.2 లక్షలు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టాపర్లకు రూ.లక్ష 612 మండల టాపర్లలో ఒక్కొక్కరికి రూ.10,000 రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాల లో ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్తిరుపతి, సంతోష్, నవీన్, శివప్రసాద్, రామరాజు ఆఫీసర్స్ పాల్గొన్నారు

## 7వ వార్డు లో ఇండిపెండెంట్ గా బరిలో ఇనుముల విజేత

మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ ఇనుముల విజేత సత్యనారాయణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించ గా పార్టీ టికెట్టు మరొకరికి కేటాయించడంతో సతీష్ తన సతీమణి విజేతను ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిపారు. ఏడవ వార్డులో ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారు కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇనుముల సతీష్ సతీమణి విజేత బరిలో నిలిచారు ఇక్కడ ఎన్నిక రసవత్త రంగా మారింది. కాగా పట్టణంలోని అందరి దృష్టి ఏడవ వాడు పైన ఉంది.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

రామగిరి ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రామగిరి మండలం నాగ పెల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ మంగళవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను వారు కలిశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, తాటి శ్రీనివాస్ ,కొండవేన ప్రభాకర్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## డిఫెన్స్ ఉద్యోగాలు “తేజ“మయం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

డిఫెన్స్ రంగంలో తమ విద్యా సంస్థ నుండి 30 మంది విద్యార్థులు ఎన్నికయ్యారని తేజస్ విద్య సంస్థల చైర్మెన్ సతీష్ రావు ఒక ప్రకటనలో




మంగళవారం తెలిపారు. ఇండియన్ నేవీకి 15 మంది, జీడీలో వివిధ విభాగాలకు 15 మంది విద్యార్థులు ఎన్నికయ్యారన్నారు. ఫిబ్రవరి లో ఉద్యోగంలో రిపోర్టింగ్ చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రతీ సంవత్సరం తమ సంస్థ నుండి ఉద్యోగాలు సాధించే విద్యార్థుల సంఖ్య పెరగడం ఆనందంగా ఉందన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి విద్యార్థినిలకు కూడా డిఫెన్స్ కోచింగ్ మొదలుపెడుతున్నట్టు చెప్పారు. హైద్రాబాద్ శ్రీచైతన్య విద్యా సంస్థ భాగస్వామ్యంతో ఐఐటీ, జేఈఈ విద్యార్థుల కోసం ఎలవేట్ కార్యక్రమం ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ లో స్టాక్ ఫుల్.. దుకాణంలో స్టాక్ నిల్

### ఎరువుల దుకాణం ఎదుట రైతులు ఆందోళన..

మానకొండూర్, ప్రభాతవార్త,

మండలంలోని అన్నారం గ్రామంలో ఎరువుల దుకాణం ఎదుట మండల రైతులు యూరియా కోసం మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని వేగురుపల్లి, అన్నారం, లక్ష్మీ మ్రపూర్, లలితాపూర్, రాఘవపూర్, గ్రామాలకు చెందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యూరియా కోసం ఆన్లైన్ యాప్ ద్వారా అన్నారం గ్రామంలోని ఓ ప్రైవేట్ ఎరువుల దుకాణాన్ని ఎంపిక చేసుకొని యూరియాను ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్నారు. అనంతరం పలు గ్రామాల రైతులు తమ వాహనాలపై యూరియా కోసం అన్నారం ఎరుల దుకాణం వద్దకు వెళ్లగా ఆ షాప్ యజమాని దుకాణాన్ని మూసుకొని వెళ్లిపోయాడు. దీంతో రైతులు షాప్ ఎదుట గంటపాటు ఆందోళన చేపట్టారు. ఆన్లైన్ యాప్ ద్వారా రైతుల అందరం యూరియా బుక్ చేసుకుంటే ప్రవేట్ ఎరువుల దుకాణంలో యూరియా బస్తాలు లేవని, షాప్ యజమాని షాపును మూసుకొని వెళ్ళిపోయాడని, ఆన్లైన్ లో యూరియా స్టాక్ ఫుల్ గా ఉన్నట్లు చూపిస్తుందని, బుకింగ్ చేసుకుంటే షాప్ లో ఎరువులు లేవని ఆందోళన చేపట్టారు. ఇదే విషయమై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ప్రభాత వార్త వివరణ కోరగా ఆన్లైన్ యాప్ లో సాంకేతిక లోపం వలన అన్నారం ఎరువుల దుకాణంలో యూరియా స్టాక్ ఉన్నట్లు చూపించడం జరిగిందన్నారు. షాప్ యజమాని తప్పిదం వల్ల ఇలా జరిగిందని సమాధానం ఇచ్చారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు.



# సొమ్ము ఉన్నోళ్ళకే బీ -ఫామ్‌లు

**-జెండాలు మోసినోళ్ళకు .. పార్టీలకు జై కొట్టినోళ్ళకు మొండి చెయ్యి**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయా పార్టీల ఆశావహులు**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీల మనుగడకు కార్యకర్తలే నాటి నుంచి నేటి వరకు పునాదులు. అన్ని రాజకీయ పార్టీలు ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు కార్యకర్తలను ఐదు సంవత్సరాలుగా కరివేపాకుల్లా వాడుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీకు యేండ్ల తరబడి జెండాలు మోసినోళ్ళకు, ఆ పార్టీలకు జేజేలు కొట్టినోళ్ళను పక్కన పెట్టి రాజకీయ పరపతి, సొమ్ములు (డబ్బులు) ఉన్నవాళ్ళకు బీ -ఫామ్‌లు ఇవ్వడంతో కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం, హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో ఆయా రాజకీయ ప్రధాన పార్టీలు పనిచేసిన ఒరిజినల్ కార్యకర్తలను పక్కన పెట్టి నిన్న, మొన్న పార్టీలు మారి కండువాలు కప్పుకున్న వారికి, డబ్బులు ఉన్న వారికి బీ -ఫామ్‌లు ముట్టచెప్పడంతో మూడు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు కన్నీటి పర్యంతం అయ్యారు.ఇష్టానుసారంగా పార్టీల అధినేతలపై దుమ్మెత్తిపోస్తున్నారు. పూర్తి వివరాలలోకి వెళితే ...

హుజురాబాద్ మున్సిపాలిటీలో జమ్మికుంట మున్సిపాలిటీలో పార్టీలను, నాయకులను నమ్ముకుని నిన్న సాయంత్రం వరకు బీ -ఫామ్‌లు ఇస్తామంటూ మభ్యపెట్టిన రాజకీయ పార్టీల అధినేతలు మంగళవారం మధ్యాహ్నం బీ -ఫామ్‌లను వారికి నచ్చిన వారికి, వారు మెచ్చిన వారికి, బ్యాంకు బ్యాలెన్స్‌లను చూపెట్టిన వారిని బీ- ఫామ్‌లు ముట్టచెప్పడంతో పార్టీకు సేవలు చేసిన కార్యకర్తలు కరివేపాకుల్లా మిగిలిపోయారు. ఎట్టి పరిస్థితుల్లో మాకు అన్యాయం చేసిన పార్టీల నేతలను వదిలిపెట్టేది లేదని, పార్టీల ఆదేశాలను ఖాతరు చేయమని స్వతంత్ర్య లేదా రెబల్ అభ్యర్థులుగా పోటీలో నిలిచి బీ -ఫామ్‌లు ఇచ్చిన నేతలకు తగిన బుద్ధి చెపుతామని, పలు పార్టీలకు చెందిన రెబల్ అభ్యర్థులు తెగేసి చెపుతున్నారు. రెండు రోజులుగా ప్రధాన పార్టీల నాయకులు నామినేషన్ వేసిన వారి పార్టీకు చెందిన అభ్యర్థులను కనీసం మీరు విత్‌డ్రా చేసుకోండి అని అడగకుండా మీకే ఇస్తున్నాం బీ -ఫామ్ అంటూ, ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేసి తీరా సమయానికి నట్టేటా ముంచారని, హుజురాబాద్ జమ్మికుంట పట్టణాలలో పలు రాజకీయ పార్టీలకు చెందిన, పలు రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు వారి అసంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉసురుపోసుకున్న ఏ రాజకీయ పార్టీ చరిత్రలో మనుగడ సాగించిన దాఖలాలు లేవని, బీ -ఫామ్‌లు లభించని ఆశావహులు శాపనార్థాలు పెడుతున్నారు.



## బీఆర్ఎస్ కోవర్టులకే కాంగ్రెస్ టికెట్లా ..?

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలికి బీ- ఫామ్**

**నిరాకరణతో కంటనీరు పెట్టిన మహిళలు**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో సంవత్సరాల తరబడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దళిత బిడ్డగా సేవలు అందించినప్పటికి కాంగ్రెస్ పార్టీ అధినాయకులు నేను ఒక దళిత బిడ్డనని, నా దగ్గర డబ్బు లేదని, బీ -ఫామ్ ఇవ్వకపోవడం పట్ల పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వేముల పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అప్సర్ విలేకర్ల సమావేశంలో కంటతడి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవలు చేసిన, జెండాలు మోసిన, క్రమశిక్షణగా ఉన్న కార్యకర్తలను అణగతొక్కి ధనబలం, అంగబలం, రాజకీయ బలం ఉన్న వారికి బీఆర్ఎస్ పార్టీ నుంచి తరలి వచ్చిన ఇన్‌ఫార్మర్‌లకు, బీ -ఫామ్‌లు ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ బీ -ఫామ్‌లు లభించని ఆశావహులు కాంగ్రెస్ పార్టీ నేతల తీరుపై మండిపడ్డారు. ఇంతకాలంగా కాంగ్రెస్ పార్టీకు విధేయులుగా ఉండి, చిత్తశుద్ధితో పనిచేసినప్పటికి పార్టీ మమ్మల్ని దూరం చేసుకుందని,వారి దృష్టిలో మేము చేసిన తప్పు ఒకటేనని, రాష్ట్ర ఎమ్మెల్సీ, పీసీసీ ఉపాధ్యక్షుడు బల్మూరు వెంకట్ హుజురాబాద్‌కు వచ్చినప్పుడు ఆయనకు స్వాగతం పలికి ఆయన శాలువా కప్పడమే మేము చేసిన పాపమని, నేతల



మధ్య ఉన్న వైశమ్యాలను మనస్సులో పెట్టుకుని, ఆవులు, ఆవులు పొట్లాడి లేగల కాళ్ళు విరిచినట్లుగా ఈ రోజు బీ -ఫామ్ ఇవ్వకుండా, మేము దళితులం అయినందుకే మమ్మల్ని అణగతొక్కుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చుకున్న వారికి బీ -ఫామ్‌లను అమ్ముకున్నారని అన్నారు. తాము ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో మా సత్తా చూపిస్తామని, అప్పుడే మేము గెలిచి రాష్ట్ర పీసీసీ అధిష్టానం వద్దకు వెళ్ళి మళ్ళీ పార్టీలోకి వచ్చేలా కృషి చేస్తామని, వారు తెగేసి చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో బీ -ఫామ్‌లు లభించని ఆశావహులు బండ తిరుమల, కుర్ర శ్రీనివాస్, కుడికాల శ్రీనివాస్, మహ్మద్ కౌశిక్, గోస్కుల కిరణ్, సాధిక్‌పాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## చేతి పంపునకు మరమ్మత్తులు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఖమ్మంపల్లిలోని 6వ



వార్డు గొల్లవాడలో చేతి పంపు గత కొంత కాలంగా పని చేయకపోవడంతో స్థానికులు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులతో స్పందించి వార్డు సభ్యురాలు వేల్పుల మణీశ్వరీ శ్రీశైలం మంగళవారం మరమ్మత్తులు చేయించి, చేతి పంపును పునరుద్ధరించారు. దీంతో వార్డు సభ్యురాలుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం

*రామగిరి, ప్రభాతవార్త:*

రామగిరి మండలం పన్నూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ చిందం మహేష్ చొరవతో పరిష్కరించారు. పాఠశాలలోని హ్యాండ్ బోరింగ్ చెడిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ మహేష్, మంగళవారం స్వయంగా దగ్గరుండి హ్యాండ్ బోరింగ్ మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. దీంతో పాఠశాలలో తాగునీటి సౌకర్యం పునరుద్ధరించబడింది. తక్షణమే స్పందించి సమస్యను తీర్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గుగులోత్ ప్రేమలత, గ్రామపంచాయతీ సిబ్బంది చిందం శంకర్, మోత్కూరు సాయి, శంకర్, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.



# హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై జెండా ఎగరేస్తాం

**-గెలుపు గులాబీ అభ్యర్థులదే..**

**- బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలి**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :*

మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరేస్తామని, ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన రెండు మున్సిపాలిటీలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ బీ ఫారాలను అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో కోట్లాది రూపాయలతో గత పదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేసారు. నాటి రెండు మేజర్ గ్రామపంచాయతీలు నగరపంచాయతీలుగా, మున్సిపాలిటీలుగా చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రెండు పట్టణాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లిచ్చామని అన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, స్మశాన వాటికలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తమ ప్రభుత్వం నిర్వహించిందని, మున్సిపల్ కాంప్లెక్సులను, మున్సిపల్ కార్యాలయాల భవనాలను తమ ప్రభుత్వమే నిర్మించిందని గుర్తు చేసారు.

**-కాంగ్రెస్ చేసిందేమి లేదు**

--------------------

రాష్ట్రంలో రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి చేసిందేమి లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. నాటి బి ఆర్ ఎస్ అభివృద్దే తప్ప హుజురాబాద్లో, జమ్మికుంటలో ఒక్క సిసి రోడ్డయినా నిర్మించారా? అని అయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటికూడా అమలు కాలేదని, హుజురాబాద్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ బలంగా ఉందని, 60కి 60స్థానాలను గెలిచే అవకాశం ఉంది అని రెండు మున్సిపాలిటీలు గెలుచుకుంటామని అయన ధీమా వ్యక్తం చేసారు. కొన్ని చోట్ల కాంగ్రెస్, బి జె పీ పార్టీలకు అభ్యర్థులు కూడా కరువయ్యారని, ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ వైపు బి ఆర్ ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు. తమ అభ్యర్థులంతా ప్రజలతో మమేకమై పనిచేస్తారని, ప్రజా సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని, గుణపాఠం చెప్పాలని అయనపిలునిచ్చారు.



# మున్సిపల్ ఎన్నికల వేళ నిబంధనలు అతిక్రమిస్తే అభ్యర్థులపై కేసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో మారుతినగర్ (60వ డివిజన్), విఠల్ నగర్ (12వ డివిజన్)లలో బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అభ్యర్థులు, వారి అనుచరులు ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేసినా, వ్యక్తిగత దూషణలకు దిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భవనాలు,



ప్రార్థనా మందిరాలపై గోడ రాతలు రాయడంపై నిషేధం ఉందని, ప్రైవేట్ ప్రాంగణాల్లో ప్రచారం చేయాలంటే ఇంటి యజమాని అనుమతి పత్రం ఉండాలని సూచించారు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రచారానికి అనుమతి ఉంటుందని, మైక్ సెట్లు, ర్యాలీలకు ముందస్తు పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదని, గెలుపోటముల తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని హెచ్చరించారు. అభ్యర్థుల అనుచరులు తప్పు చేసినా సరే, బాధ్యతగా అభ్యర్థులపైనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు. ప్రజలం నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐలు రమేష్, అనూష, క్రైమ్ విభాగం సిబ్బంది, బ్లూ కోల్ట్స్ బృందాలు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఘవాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే వరకు పోరాటం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాఘవాపూర్ గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. శనివారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో పార్టీ నాయకులు, గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, రాఘవాపూర్ ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా, ఇప్పటివరకు ఒక్క ఇంటికి కూడా అనుమతి పత్రాలు (ప్రొసీడింగ్స్) ఇవ్వకపోవడం దారుణమన్నారు. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో ఇళ్ల నిర్మాణం కోసం వెంటనే ముగ్గు పోయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులను ఏకం చేసి ఎమ్మెల్యే



కార్యాలయాన్ని, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, కుమ్మరి శ్రీశైలం, వారితో పాటు గ్రామస్థులు ఏంజాల కుమార్, కనకయ్య, పర్వతాలు, శ్రీను, స్వప్న, దిలీప్, సదయ్య, ఎల్లయ్య, సారయ్య తదితరులున్నారు.

## సన్‌షైన్ విద్యార్థుల చేనేత మొగ్గం సందర్శన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మండల కేంద్రంలోని చేనేత కార్మికులు గోలి రమణయ్య ఆధ్వర్యంలో



నడుస్తున్న చేనేత మొగ్గాన్ని సన్ షైన్ విద్యార్థులు విద్యా విహారయాత్రగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతివనితో వస్త్రాలు ఎలా తయారు చేయబడుతాయో ప్రత్యక్షంగా చూశారు. హ్యాండ్లూమ్‌పై కార్మికులు ఎంతో నైపుణ్యంతో, శ్రమతో పనిచేసే విధానాన్ని వారు ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా సన్‌షైన్ స్కూల్, పెగడపల్లి పనిచేస్తూ, తరగతి గదుల్లో పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి ప్రాయోగిక, అనుభవాత్మక విద్యా కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తోంది. ఇటువంటి విద్యా విహారయాత్రల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, సమాజంపై అవగాహన పెంపొందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతోంది. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు అక్కడ పనిచేసే చేనేత కార్మికులతో మాట్లాడి, వారి దైనందిన జీవితం, కష్టాలు మరియు శ్రమ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్శన ద్వారా చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను, భారతదేశ సంప్రదాయ కళల విలువను విద్యార్థులు మరింతగా అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులతో మాట్లాడుతూ, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలా చేయడం ద్వారా మన సంప్రదాయాలను కాపాడడంతో పాటు అనేక కుటుంబాల జీవనోపాధికి సహకరించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో గోలి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కోతుల దాడి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వా

నిజాంపేట గ్రామానికి చెందిన కల్వల. శ్రీనివాస రెడ్డి మీర్జంపేట గ్రామం లో మంగళవారం కోతుల దాడి గాయాల పాలయ్యారు కోతుల దాడిలో కాలు చెయ్యి విరిగి జమ్మికుంటలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు

## నాగేపల్లిలో దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ గారు తెలిపారు. గ్రామంలో దోమల ఉధృతి పెరగడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న సర్పంచ్, వెంటనే స్పందించి మంగళవారం సిబ్బందితో కలిసి ఫాగింగ్ చేయించారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఫాగింగ్ మిషన్ ద్వారా మందును పిచికారీ చేయించి, దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, పరిశుభ్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. సమస్యను విన్న వెంటనే స్పందించి ఫాగింగ్ చేయించిన సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్‌కి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్యాంకర్లు ప్రభుత్వ లక్ష్యాల సాధనకు తోడ్పడాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ లక్ష్యాలను చేరుకోవడంలో బ్యాంకర్లు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డీసీసీ, డీఎలఆర్సీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని, మహిళలు వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకులు సహకరించాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 1471 కోట్ల పంట రుణాలు, స్వశక్తి సంఘాలకు 361.60 కోట్లు, ఎంఎసఎంఈలకు 926 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. పీఎం స్వానిధి, ముద్ర, పీఎం విశ్వకర్మ వంటి పథకాల ద్వారా వీధి వ్యాపారులు, యువతకు స్వయం ఉపాధి కల్పించాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల రుణాల రికవరీపై శ్రద్ధ వహిస్తూనే, కొత్త యూనిట్ల ఏర్పాటుకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## బహిరంగ మద్యపానం, డీజేలపై ఆంక్షల పొడిగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై ఉన్న నిషేధాన్ని ఫిబ్రవరి 1 నుండి మార్చి 1 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. రోడ్లపై మద్యం సేవించి అసభ్య పదజాలంతో ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 223 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా శబ్ద కాలుష్యం నుండి చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులకు ఉపశమనం కలిగించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజేల వినియోగంపై కూడా నిషేధం కొనసాగుతుందని సీపీ స్పష్టం చేశారు. ఏదైనా కార్యక్రమానికి మైక్ సెట్ వాడాల్సి వస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. డ్రోన్ల వినియోగంపై కూడా ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. నగర పోలీస్ చట్టం ప్రకారం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, సభలు నిర్వహించాలన్నా పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి అని సీపీ తెలిపారు. బంద్‌ల పేరుతో విద్యాసంస్థలను, కార్యాలయాలను బలవంతంగా మూయించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## వకీల్‌పల్లి మైన్ వద్ద ఏఐటీయూసీ ధర్నా



యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్‌జీ2 పరిధిలోని వకీల్‌పల్లి గనిలో పనిచేస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను కేవలం ఆ గనిలో పనిచేసే స్థానిక కార్మికులతోనే నింపాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అన్ని ఏరియాల ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం కొత్తగా జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో స్థానికులకు ఒక రకమైన నిబంధనలు, ఆర్‌జీ2లో మరో రకమైన నిబంధనలు అమలు చేయడం సరికాదని, గతంలో మాదిరిగానే ఇక్కడి అర్హత గల కార్మికులకు అవకాశం ఇవ్వాలని స్పష్టం చేస్తూ గని మేనేజర్‌కు మెమోరాండం సమర్పించారు. పై కేటగిరీలో పనిచేస్తూ సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్‌గా సెలెక్ట్ అయ్యే వారికి బేసిక్ ప్రొటెక్షన్ కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. వకీల్‌పల్లి మైన్‌లో స్టాచ్యుటరీ ట్రైనింగ్ చేసిన ఉద్యోగుల జీతాలను గత రెండు నెలల నుండి మొత్తానికి మొత్తంగా రికవరీ చేసి, వారికి జీరో పేమెంట్ వచ్చేలా చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి రికవరీ చేసిన జీతాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. ప్రకాష్, జీగురు రవీం దర్, బి. అన్నారావు, మామిడి మహేందర్, బొట్ల సంపత్, బొంత రాజు వెంకటేష్, నరేష్, భూమయ్య, రాకేష్, నాగరాజు, శ్యామ్, అజయ్, అభినవ్ ఉన్నారు.

## క్రైస్తవ నిరుద్యోగ యువతకు ఉచిత ప్లంబర్ శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ క్రైస్తవ మైనార్టీ యువతకు 90 రోజుల పాటు ఉచితంగా ప్లంబర్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు తెలిపారు. ఎన్టీపీసీలో నిర్వహించే ఈ శిక్షణకు 7వ తరగతి చదివి, 18 నుండి 45 ఏళ్ల లోపు ఉన్న వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు మరియు ఆధార్ కార్డుతో ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్ రూమ్ నెంబర్ 232లో సంప్రదించాలని ఆయన కోరారు.

చొప్పదండి వార్త

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందజేస్తాం**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త:



మండలం లోని బూరుగుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్, లైబ్రరీ ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధి హామీ నిధులు రూ. 8 లక్షల తో నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం సహకారంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలలో డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని కొత్త పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు సహకరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సర్పంచ్ దూలం కల్యాణ్, తాహసిల్దార్ అంబటి రజిత, ఎంపి డి ఓ దమ్మని రాము, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్,ఉప సర్పంచ్ తిరుపతి,సాగి అజయ్ రావు, దూలం శ్రీనివాస్, దూలం అంజయ్య,బుర్గ గంగన్న, నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

చొప్పదండి/వీణవంక ప్రభాతవార్త,



మండల పరిధిలోని, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె కనుకమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, మల్లారెడ్డిపల్లి గ్రామ మూడో వార్డ్ సభ్యులుకర్రె నాని యాదవ్ చేయూతని అందించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో మార్త రాజేష్, కొమురె శ్రీనివాస్,రాయనవేని సమ్మయ్య, కర్రె శ్రీనివాస్, కర్రె వెంకటస్వామి,రాయనవేణి తిరుపతి,దూలం సురేష్,దూలం సదయ్య,పూదరి హరీష్, తదితరులు పాల్గొన్నారు

## ఇక పుర పోరు కు సై

**ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు**

**14 వార్డులలో 63 మంది అభ్యర్థులు**

**ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు షురూ**

**పోటాపోటీ ప్రచారానికి సిద్ధం**

చొప్పదండి ప్రభాతవార్త,

పురపాలక సంఘం ఎన్నికల అభ్యర్థుల ఎంపిక అధిష్టానం ఖరారు చేసి నామినేషన్లను దాఖలు చేయడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులను ఖరారు చేసి పుర పోరుకు సిద్ధం చేశారు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజెపి, బి ఆర్ ఎస్ పార్టీల అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేసి మంగళవారం ఎన్నికల అధికారులకు తమ అభ్యర్థుల బి ఫామ్లను అందజేశారు దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు బీఫామ్ దాఖలు కావడంతో ప్రచార హోరుకు సిద్ధమయ్యారు పోరా ఓరి ప్రచారాన్ని చేపట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు ఓటర్ నాడీని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు వారి అత్యంత విశ్వసనీయ మిత్రుల ద్వారా ఇతరుల ద్వారా ఓటర్లను ప్రసన్నం చేసుకునే మార్గాలకు దారులను వెతుక్కుంటున్నారు చొప్పదండి పట్టణంలోని పురపాలక సంఘం లో 14 వార్డులు ఉన్నాయి ఒకటవ వార్డులో ఆరు అభ్యర్థులు బరిలకుండగా రెండో వార్డులో ముగ్గురు మూడవ వార్డులో ఐదుగురు నాలుగో వార్డులో ఐదుగురు 5వ వార్డులో ఆరుగురు ఆరవ వార్డులో ముగ్గురు ఏడవ వార్డులో ముగ్గురు ఎనిమిదో వార్డులో ఆరుగురు 9వ వార్డులో ఏడుగురు పదవ వార్డులో ఐదుగురు 11వ వార్డులో ముగ్గురు 12వ వార్డులో ముగ్గురు పదమూడవ వార్డులో నలుగురు 14వ వార్డులో నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు వీరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వారిలో ఉన్నారు వీరందరూ ఇంటింటి ప్రచారానికి సిద్ధం అయ్యారు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలను చేస్తున్నారు 14 వార్డులలో 63 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు వీరిలో గెలిచేది ఎవరో ఓటమి చెందేది ఎవరో ఓటర్ చేతిలోనే ఉంది అందుకే ఓటర్ నాడీ పట్టేందుకు అభ్యర్థులు పురపోరులో సై అంటున్నారు

## ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ఒకటో వార్డు రెండో వార్డులలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు ఈ మేరకు ఒకటి రెండు వార్డులలో పిల్లలు తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి అభివృద్ధికి చేయూతలిస్తుందని చొప్పదండి పురపాలక సంఘాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ పురపాలక సంఘంగా తీర్చిదిద్దుతానని తెలిపారు చొప్పదండి పట్టణంలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణారి అభ్యర్థి కొట్టె సునీత అశోక్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కొండగట్టులో జమదగ్ని రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ముత్యంపేట కొండగట్టు లోనిశ్రీశ్రీశ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ ఆలయంలో పట్నాలు, బోనాల పండగ, రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా గీత కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. ఈనెల 2 నుండి11 వరకు ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈనెల 6 వరకు జోగి ఎత్తడం కార్యక్రమ ఘనంగా నిర్వహిస్తున్నారు,కాగా, మంగళవారం ఎల్లమ్మ తల్లిఉత్స వమూర్తులతో జోగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి, ఇంట్లోకి ఆహ్వానించి మంగళహారతులు ఇచ్చి ఒడిబియ్యం సమర్పించుకొని దర్శించుకున్నారు, ఇదిలా ఉండగా, ఈనెల 8 ఆదివారం నేరుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి బోనాలను సమర్పించడం,10 న పుట్ట ధని కార్యక్రమం అనంతరం, 11 న ప్రతి కుటుంబం నుండి భారీ ఊరేగింపుతో బోనాలతో రేణుక ఎల్లమ్మ ఆలయానికి తరలివచ్చి సమర్పించడం, ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని గీత కార్మిక సంఘ నాయకులు తెలిపారు,కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, గీత కార్మిక సంఘం నాయకులు పంజాల మల్లేశం గౌడ్, గుర్రం మల్లేశం గౌడ్, పులి ఆంజనేయులు గౌడ్, పంజాల మధు గౌడ్, గుర్రం మల్లేశం, బక్కయ్య గౌడ్, తోపాటు గీత కార్మిక సంఘానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు,

## తాటి ఈత వనాలను పెంచి గీతకార్మికులను ఆదుకోవాలి

**గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్**

మల్యాల /ప్రభాతవార్త



రాష్ట్రంలో తాటి ,ఈత వనాలను పెంచి గీతకార్మికులను ఆదుకోవాలని గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ ,శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదానం సత్రం కొండగట్టు ఫౌండర్, చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ కోరారు, తాటి ,ఈత కల్లులో ఎన్నో ఔషధ గుణాలైన బి, సి రకాల విటమిన్, ,పొటాషియం, ప్రొటీన్లు ఉండి జీర్ణక్రియకు, గుండె రక్షణకు, క్యాన్సర్, మూత్రాశయంలో కిడ్నీలలో రాళ్ళు కరగడానికి, వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఇంకా ఎన్నో రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో తాటి ,ఈత వనాల పెంపునకై ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి గీత కార్మిక కుటుంబాలకు ఆదుకోవాలన్నారు, అంతేకాకుండా గ్రామాల్లో మొక్కల పెంపకాన్ని ఉపాధి హామీ పథకంలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు, గీత వృత్తి ఆధారపడ్డ కుటుంబాలు అంతరించి పోకుండా కాపాడాలని ఆయన కోరారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేత

**సామాజిక వేత్త తూడి లచ్చన్న**

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణం అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగ చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తూడి లచ్చన్న ఇరువైవేల రూపాయలు రజక సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తుడి లచ్చన్న మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లతో పోరాడిన వీరవనిత ధైర్యశాలి అని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉపసర్పంచ్ దాది లావణ్య హరీష్, మాజీ ఎంపీటీసీ తడిగొప్పుల రమేష్, రజక సంఘ అధ్యక్షుడు లింగంపల్లి అనిల్, వార్డు మెంబెర్ లు లక్ష్మణ్,అఖిల్, ఆంజనేయులు పాల్గొన్నారు

## మల్యాల లో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పట్నాలు, కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా నుండి గీతా కార్మిక కుటుంబాలు, భక్తులు ఎల్లమ్మ తల్లికి ఊరేగింపుగా మహిళల పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు, ఈ సందర్భంగా డప్పు కళాకారుల నృత్యాలు, విన్యాసాలు బోనాల సందడితో మల్యాల లో పండుగ వాతావరణం ఏర్పడింది, కాగా, ఆలయంలో పండితుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో ఘనంగా జరిపారు, ఈ కార్యక్రమానికి ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ గీత కార్మిక కుటుంబాలు, స్థానిక గీత కార్మిక కుటుంబాలతో పాటు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా అనంతరం అన్న ప్రసాదం పంపిణీ చేశారు,

# కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

## - చల్మెడ లక్ష్మీనరసింహ రావు

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ మున్సిపల్ పరిధిలో కెసిఆర్ పాలనలో సుమారు 300 కోట్ల రూపాయలతో భారీ అభివృద్ధి జరిగిందని, కాబట్టి రాబోయే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు తమ పార్టీకే ఉందని బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. మంగళవారం వేములవాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 90 కోట్లతో గుడి చెరువు సుందరీకరణ, 47 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు, 18.5 కోట్లతో బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. అలాగే మిడ్ మానేరు నుంచి పైప్ లైన్ ద్వారా గుడి చెరువును నిండుకుండలా మార్చామని, పార్కులు, రైతు మార్కెట్లు నిర్మించిన ఘనత కెసిఆర్‌దేనని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ల దాటినా కాలయాపన తప్ప చేసిందేమీ లేదని, తాము కట్టిన రైతు బజార్‌ను



కూడా ప్రారంభించలేని అసమర్థ స్థితిలో ఉన్నారని విమర్శించారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు పనులు చేస్తున్నట్లు నటిస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని చల్మెడ హెచ్చరించారు. వేములవాడ ఆలయం విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆది శ్రీనివాస్‌ను ప్రశ్నిస్తూ ఈ నెల 11న జరుగబోయే ఎన్నిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# అభివృద్ధికై 'చేతి' గుర్తుకే ఓటేయ్యండి

## - ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. మంగళవారం 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజన్న ఆలయాన్ని వెయ్యి ఏళ్ల పాటు నిలిచేలా 4 ఎకరాల్లో విస్తరిస్తున్నామని, 50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గతంలో పాలించిన పార్టీలు వేములవాడను



విస్మరించాయని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని, తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుల అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధికి నిరంతరం మద్దతు ఇవ్వాలని, చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయ్

చందుర్తి ప్రభాతవార్త:



తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్విని చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ గుడిసె విజయ్ అన్నారు, చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో మూడపల్లి, మర్రిగడ్డ గ్రామాల్లో ఆర్థిక,అక్షరాస్యత, బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమాన్ని, ఈ సందర్భంగా మేనేజర్ విజయ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, రైతులకు వ్యవసాయ రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలతో పాటు, వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు, అలాగే దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలుక మల్లేశ్వరి అంజిబాబు, దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి,బ్యాంకు అకౌంట్ నీత, సిబ్బంది, స్వశక్తి మహిళలు, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ ను సర్పంచులు సన్మానించారు.

# విద్యార్థులకు అభినందనలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన సీఎంకప్ క్రీడా పోటీల్లో వాలీబాల్ ప్రథమ, ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించగా సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో కూడా విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు పోతుగంటి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు సుంకటి అజయ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి కోరారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ పనులు లేకపోవడం కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బీరయ్య, కార్యదర్శి సతీష్, ఫీల్ అసిస్టెంట్ జవ్వాజి తిరుపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

## - జాబితా విడుదల చేసిన బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ మున్సిపల్ ఎన్నికల పోరులో బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. మంగళవారం బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు 28 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో వార్డుల వారిగా 1వ వార్డు రేగుల లత, 2 ఏనుగు జ్యోతి, 3 ఉల్లెందుల లక్ష్మి, 4 మారం కుమార్, 5 వాసాల లావణ్య, 6 నీలం శేఖర్, 7 సుంకపాక రాజు, 8 కందుల క్రాంతి కుమార్, 9 రామతీర్థపు మాధవి, 10 మొట్టల అనూష, 11 వెంగళ అనిత, 12 నిమ్మశెట్టి విజయ్, 13 లింగంపల్లి మమత, 14 నిమ్మశెట్టి రాజు, 15 గోస్కుల నర్సయ్య, 16 కొండ కనకయ్య, 17 పబ్బ మహేష్, 18 కొండ నర్సయ్య, 19 జంగటి శ్రీనిధి, 20 సందుల మహేశ్వరీ, 21 లైసెట్టి లావణ్య, 23 మోతుకు జమున, 24 నామాల కమలాకర్, 25 గూడూరి మధు, 26 మామిండ్ల జమున, 27 పెద్ది లలిత, 28 పైడి స్వప్నలుగా ప్రకటించారు. దీంతో పార్టీ బిఫారం పొందిన అభ్యర్థులు ప్రచారంలో మరింత వేగం పెంచారు.

# వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

## - జాబితా విడుదల చేసిన పట్టణ అధ్యక్షుడు

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మొత్తం 28 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను విడుదల చేశారు. 1వ వార్డు నుంచి సంగ హన్మవ్వ, అదేవిధంగా 2 లింగంపల్లి జ్యోతి, 3 గుడిసె సంతోష కరుణాకర్, 4 తోట రాజు, 5 బొజ్జ భారతి, 6 కాశ శ్రీను, 7 అక్కనపల్లి నరేష్, 8 సాగరం వెంకటస్వామి, 9 నీలం మమత, 10 సిరిగిరి శ్రీకాంత్ సంగీత, 11 సరిపెల్లి అర్చన, 12 రామతీర్థపు కృష్ణవేణి, 13 మూడపల్లి నీలమ్మ, 14 తుము మధు, 15 పుల్కం రాజు, 16 కూరగాయల శ్రీశైలం, 17 అక్కి గణేష్, 18 కొండ రాజశేఖర్, 19 సుగురు లక్ష్మి, 20 పెంట స్వరూన్, 21 కోల్యకర్ మస్తాన్, 22 ఇప్పపూల మమత, 23 నామాల ఉమ, 24 అన్నారం శ్రీను, 25 కొక్కుల బాలకృష్ణ, 26 సిర్రం శిరీష యాదవ్, 27 బుట్టి లావణ్య, 28 గొప్పనగరి మాధవిగా ప్రకటించారు. అభ్యర్థుల ప్రకటనతో వేములవాడలో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది.

# పరీక్షల ఒత్తిడి నివారణ, మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

## -అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్

రుద్రంగి ప్రభాత వార్త:



జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షఒత్తిడి నివారణ, మానసిక ఆరోగ్యం, మత్తు పదార్థాలపై డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళన, డిప్రెసెన్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించడం జరిగిందన్నారు.మానసిక ఆరోగ్యం కాపాడుకోవడానికి అవసరమైన సూచనలు చేశామన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలనువివరించడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు సంతోష్, నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన

వేములవాడ, ప్రభాతవార్త: నేడు వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటించనున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నాంపల్లి వద్ద అభ్యర్థులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొంటారు. పట్టణంలోని మహంకాళి ఆలయం, అంజనీ నగర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ఎన్నికలపై దిశా నిర్దేశం చేయనున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

గొల్లపల్లి, ప్రభాతవార్త:
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిఎంహెచ్‌వో డా. జి. సుజాత గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణ, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, రోగులకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. నాన్ కమ్యూని కేబుల్ డిసీజెస్ సర్వేలు, ఆశా వర్కర్ల పనితీరును సమీక్షించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో గర్భిణీ స్త్రీలు చెకప్‌కు వచ్చిన వారికి యోగా, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే సాధారణ డెలివరీల అవసరం, లాభాలపై వివరించారు. అనంతరం ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సమీక్షించిన డా. సుజాత, మహిళల ఆరోగ్య సంరక్షణలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. బీపీ, షుగర్, క్యాన్సర్, థైరాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారోగ్య అధికారి డా. వై. శ్రీకాంత్, డీపీఓ జ్యోతి, రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్. నరేందర్, టీ. శారద, స్టాఫ్ నర్సులు ఎన్. జ్యోతి, ఫార్మసిస్ట్ ఎన్. లత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# ధర్మపురి మున్సిపల్ బరిలో 52 మంది అభ్యర్థులు

## -21 మంది అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ

ధర్మపురి, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం ముగియడంతో 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 15 వార్డులకు గాను 73 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయగా, సోమవారం ఇరువురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా, చివరి రోజైన మంగళవారం 19 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బరిలో నిలవనున్న అభ్యర్థులలో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు 15 మంది అభ్యర్థులు కాగా, బీఆర్ఎస్ కు చెందిన వారు 15 మంది, బిజెపి చెందిన అభ్యర్థులు 15 మంది బరిలో ఉన్నారు. అలాగే స్వతంత్రులు ఏడుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా గత కొన్ని రోజుల నుండి ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించగా, పార్టీ టికెట్లు ఖరారు కావడంతో మరింత ఉత్సాహంతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ గృహాలను మంగళవారం చందుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎల్. రాధ మంగళవారం పరిశీలించారు, గ్రామానికి మొదటి విడతలో 37 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా ఇందులో 34 నిర్మాణం జరుగుతుండగా వాటిని పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు, ఇంకా నిర్మాణం ప్రారంభించని ముగ్గురు లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు, ఎంపీడీవో వెంట సర్పంచ్ కటకం మల్లేశం, ఉపసర్పంచ్ పల్లపు ఇసాక్ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి ఫర్నిచర్ అందజేత

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ అంగన్వాడి రెండవ కేంద్రం కు ఇదే గ్రామానికి చెందిన ఏడవ వార్డు సభ్యురాలు అనసిపర్తి మానస సతీష్ మంగళవారం టేబుల్‌ను విరాళంగా అంద జేశారు, అంగన్వాడి కేంద్రానికి టేబుల్ లేకపోవడంతో విషయం తెలుసుకున్న వార్డు సభ్యురాలు టేబుల్ ను సమకూర్చారు, అంగన్వాడి కేంద్రానికి టేబుల్ ను సమకూర్చిన వార్డు సభ్యురాలిని అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చల్మెడ కృషి

## -మర్రిపల్లి గ్రామానికి 10 భారీ కేడ్లు అందజేసిన చల్మెడ రాజేశ్వరావు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరావు మర్రిపల్లి గ్రామానికి మంగళవారం పది భారీ కేడ్లను అందజేశారు. వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై మర్రిపల్లి పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీనిని గుర్తించి, ప్రజల భద్రత దృష్ట్యా బారికేడ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ చర్యతో వాహనదారులకు ముందస్తు హెచ్చరిక లభించి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇల్లెందుల లాస్య ప్రణీత్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు చాలాకాలంగా ఎదుర్కొంటున్న కీలక సమస్యను స్పందించి, చల్మెడ రాజేశ్వరావు భారీ కేడ్లను అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ భారీకేడ్ల వల్ల రైతులు, పాదచారులు, వాహనదారులకు భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం పట్ల చల్మెడ రాజేశ్వరావు చూపుతున్న చొరవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ లాస్య ప్రణీత్, మాజీ సర్పంచ్ కట్కం మల్లేశం, చల్మెడ రాజేశ్వరావును శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# పుష్పలత చికిత్సకు రూ. 2.50 లక్షల ఎలఓసీ అందజేత

## ఆపన్నహస్తం అందించిన మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి, ప్రభాతవార్త:
ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోసారి నిరూపించారు. రామగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన చిప్ప పుష్పలత అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సహాయం చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే రూ. 2,50,000 విలువైన ఎలఓసీని మంజూరు చేయించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన సహాయకులు ఈ ఎలఓసీ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. తమకు అండగా నిలిచి భారీ ఆర్థిక సాయం అందించినందుకు పుష్పలత కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురి వార్త

# నాయి బ్రాహ్మణ సంఘం యూత్ అధ్యక్షులుగా రమేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం యూత్ అధ్యక్షులుగా ఎనగందుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘ భవనంలో యూత్ సమావేశం నిర్వహించగా, సభ్యుల సమక్షంలో రమేష్‌ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు రమేష్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ఐకమత్యంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన యూత్ సభ్యులు, సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన నాయి బ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బిసి, ఎస్సీ ,ఎస్ టి జె ఏ సి జిల్లా అధ్యక్షులు మానాల కిషన్, ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ అమరపల్లి నారాయణలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు ఎనగందుల తిరుపతి, ఎనగందుల గంగాధర్, మల్లన్నపేట ఉపసర్పంచ్ ముత్యాల స్వామి, యూత్ సభ్యులు స్వామి, తిరుమలేష్, రాకేష్, తిరుపతి, చింటూ, అజిత్, మహేష్, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ఇవ్వకపోవడంతో బిజెపి పార్టీకి రాజీనామా

ధర్మపురి, ప్రభాతవార్త:



గత కొన్ని సంవత్సరాలు నుండి బిజెపి పార్టీలో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ మున్సిపల్ ఎన్నికల్లో తనకు పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ దొనకొండ నరేష్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. గత 20 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో ఉంటూ, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశానని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం జిల్లా కార్యదర్శిగా విధులు నిర్వహించానని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల్లో తాను ఉంటున్న 8 వ వార్డు ఎస్సీ మహిళా రిజర్వేషన్ కు కేటాయించారని, దాంతో నామినేషన్ ను దాఖలు చేసినప్పటికీ, బి జె పి నాయకులు తమకు పార్టీ టికెట్ కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ టికెట్ ఇవ్వకుండా బిజెపి ఉన్నత స్థాయి నాయకులు అడ్డుపడ్డారని, దాంతో పార్టీ సభ్యత్వంతో పాటు, తన పదవికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు త్వరిత గతినా పూర్తి చేయాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:
ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో స్నిగ్ధ సూచించారు. మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను, వేసవికాలంలో నీటి సమస్య ఎద్దడి తలెత్తకుండా చేతిపంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడువులోగా ఇంద్రమ్మ ఇండ్లను పూర్తి చేసి ప్రభుత్వమిచ్చే బిల్లులను పొందాలన్నారు. అనంతరంబొడ్డు స్వామి దాసు,దొబ్బల ఎల్లవ్వ,ఎగదండి మేఘన, ఇందిరమ్మ ఇంటి నిర్మాణలను పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఎం పి ఓ ఆరిఫ్ పాషా, మిషన్ భగీరథ ఏఈ కల్పన, పంచాయతీ కార్యదర్శి రంగు అభిలాష్, పాలక వర్గ సభ్యులు నిరటి వంశీ, బుర్ర రమేష్ భాధవేని కనుక సిద్ది రాములు ఉన్నారు.



# విద్యార్థుల ప్రయోగాలు వినియోగం వరకు వెళ్లాలి వినూత్నంగా ఆవిష్కరించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగినా అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మంచి విషయమని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కోతుల సమస్యపరిష్కారం వంటి ఎన్నో ఆవిష్కరణలను ఈ విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా రూపొందించారని తెలిపారు. జిల్లాలోని 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించేందుకు, మరిన్ని సైన్స్ ఆవిష్కరణలు రూపొందించేందుకు కరీంనగర్లో జిల్లా సైన్స్ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు అక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు వినియోగ వస్తువులుగా మారి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. అందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, యూనిసెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరిజాశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ పోటీలకు బధిర విద్యార్థులను సిద్ధం చేయండి

### జిల్లా యంత్రాంగం తరపున సహకరిస్తాం

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయాలని, అందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గత నెల 29 నుండి ఈనెల 1 వరకు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో " ది సైలెంట్ ఒలంపియాడ్ 2026" పేరుతో ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఆల్ ఇండియా ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. మొత్తం 28 మంది బంగారు, వెండి, రజత పతకాలు సాధించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లోకలెక్టర్ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ చాటారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లోనూ ఈ విద్యార్థులు పాల్గొనేందుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ బధిర విద్యార్థులు రాణించేందుకు సంసిద్ధం చేయాలని, మరింత శిక్షణ ఇప్పించాలన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.కమల ఉదయ కుమారి, ఉపాధ్యాయులు జే.తులసీరామ్, కె.శ్రీనివాస్ ఎన్.సుజాత, బి.అఖిల్, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.




# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి-

### మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, భద్రతపై వీడియో కాన్ఫరెన్స్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు మరియు ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీజీపీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు(ఎం సి సి), పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, క్రిటికల్ మరియు సున్నిత ప్రాంతాలపై పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ బాధ్యతలు అత్యంత కీలకమని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను గుర్తించి బైండోవర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల వివరాలు, సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలపై సంబంధిత అధికారులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి అధికారి తన పరిధిలో పరిస్థితులపై స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయాలని, డబ్బు, మద్యం తదితర ప్రలోభాలకు సంబంధించిన అక్రమ రవాణా మరియు పంపిణీపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ రోజున అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు.అలాగే, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసత్య వార్తలపై సైబర్ విభాగం ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, చట్ట విరుద్ధంగా వ్యవహరించే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని, జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్ల వివరాలను డీజీపీ కి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్పీ రఘు చందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు





# బి.ఎల్.ఓ లు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణంలోని ఎస్వీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బి.ఎల్.ఓ లు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలనిఅదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత పేర్కొన్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయాలని మరియు వివరాలు సరిచూడాలన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని




సూచించారు. వయస్సు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫోటోలు మరియు ఆధార పత్రాలను పరిశీలించాలని తెలిపారు. ఫారమ్ 6, 7, 8లను సక్రమంగా స్వీకరించాలన్నారు.స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయాలన్నారు.డూప్లికేట్ నమోదులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. మొబైల్ యాప్‌ల ద్వారా డేటా అప్‌లోడ్ చేయాలన్నారు. పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అందరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పట్టణ,గ్రామ మరియు వార్డు స్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువైనదని గుర్తు చేశారు.ఎన్నికల స్వచ్ఛతకు అందరూ సహకరించాలని కోరారు.బాధ్యతాయుతమైన పని విధానం అవసరమన్నారు.లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు.అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు.నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు.ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రాం మోహన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ వరందన్, బి ఎల్ వో లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*ఓదెల, ప్రభాతవార్త:*

ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి13న స్వామి వారి కళ్యాణం, ఫిబ్రవరి15 న మహాశివరాత్రి కి సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం శివపల్లి గ్రామంలోని తమ స్వగృహంలో దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల దేవస్థానం అభివృద్ధికి పక్క ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు తెలంగాణలోని అతిపెద్ద శైవ క్షేత్రాల లో ఒకటైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తురులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో సదయ్య, డైరెక్టర్లు జంగం కొమురయ్య, కోదాటి మనోహర్ రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, తీర్థాల రాజారాం, ఈరవేన రవికుమార్, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంట రమేష్, సామల యమున, ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ ధూపం వీరభద్రయ్య, అర్చకులు అభిషేక్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, భక్త బృందం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# లింగాపూర్‌లో మెగా లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు మాదిగ యువతకు వరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

అంతర్గాం మండలం లింగాపూర్‌లో మెగా లెదర్ ఇండస్ట్రీని వెంటనే ఏర్పాటు చేయాలని, ఇది ఈ ప్రాంతంలోని వెయ్యి మంది మాదిగ, మాదిగ ఉపకులాల యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించే ఒక గొప్ప వరమని మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 132, 134లో 25 సంవత్సరాల క్రితమే లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు సన్నాహాలు జరిగినా, కొంతమంది రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్ల అది అటకెక్కిందని ఆరేపల్లి రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ చొరవతో భూమి కేటాయింపు పత్రాలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆ భూమిలో పదిమంది కోసం చేపల చెరువు నిర్మించాలని చూడటం కుట్రపూరితమని ఆయన ఆరోపించారు. "పదిమంది కోసం చేపల చెరువు కాదు.. వెయ్యి మందికి ఉపాధినిచ్చే లెదర్ ఇండస్ట్రీ కావాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి భూములు కబ్జా కాకుండా చూడాలని విన్నవించినట్లు తెలిపారు. ఇండస్ట్రీ ఏర్పాటయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, సీనియర్ దళిత నాయకులు గజ్జల స్వామి, దేవేందర్ నాగేల్లి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి బాధాకరం

**మంథని ప్రభాతవార్త ;**

మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతిపై ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 1970లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా కొనసాగుతూనే ఎంపీపీగా ఎన్నికయ్యారని, అటు తర్వాత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావును ఓడించి ఎమ్మెల్యేగా విజయం సాధించారన్నారు. ఎమ్మెల్యేగా ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. పేదల, రైతుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న రాంరెడ్డి ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. చందుపట్ల రాంరెడ్డి మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని, ఆయన కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది
## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ప్రభాతవార్త ;**

మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులనుద్దేశించి అన్నారు. మంగళవారం రాజగృహలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలు అనేక రకాలుగా దగా పడ్డారని, మార్పు పేరుతో రాష్ట్రాన్ని అదోగతి పాలుచేశారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా మున్సిపాలిటీ అభివృద్ధిని రెండేళ్ల కాలంగా నిర్లక్ష్యం వహిస్తూ శిలాఫలకాలకే పరిమితమాయ్యాడని విమర్శించారు. మంథని మున్సిపల్ పీఠంపై టిఆర్ఎస్ జెండా ఎగిరితేనే అభివృద్ధి సాధ్యమని మంథని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు . ఆ విశ్వాసాన్ని ఓటుగా మార్చుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. బుధవారం గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, 13 వార్డుల అభ్యర్థులతో పాటు ఆయా వార్డుల ఇంచార్జులు పాల్గొన్నారు.

## ముత్తారంలో సిఎం కప్ పోటీలు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో సిఎం కప్ పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సురేష్ హాజరై వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపికనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ప్రోత్సాహక బహుమతులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా**

ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే చొరవలో భాగంగా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స మిషన్ పదవ తరగత కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను స్థానిక సర్పంచ్ బంగారు రమేష్ ఉపసర్పంచ్ గోలి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంగారు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను పెంపొందించడాని కి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులకు గణనీయమైన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర టాపర్ కు రూ .5 లక్షలు. రెండవ స్థానానికి రూ.3లక్షలు. ప్రతి జిల్లా టాపర్కు రూ.2 లక్షలు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టాపర్లకు రూ.లక్ష 612 మండల టాపర్లలో ఒక్కొక్కరికి రూ.10,000 రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాల లో ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్తిరుపతి, సంతోష్, నవీన్, శివప్రసాద్, రామరాజు ఆఫీసర్స్ పాల్గొన్నారు

## 7వ వార్డు లో ఇండిపెండెంట్ గా బరిలో ఇనుముల విజేత

**మంథని ప్రభాతవార్త ;**

మంథని మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ ఇనుముల విజేత సత్యనారాయణ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించ గా పార్టీ టికెట్టు మరొకరికి కేటాయించడంతో సతీష్ తన సతీమణి విజేతను ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిపారు. ఏడవ వార్డులో ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారు కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇనుముల సతీష్ సతీమణి విజేత బరిలో నిలిచారు ఇక్కడ ఎన్నిక రసవత్త రంగా మారింది. కాగా పట్టణంలోని అందరి దృష్టి ఏడవ వాడు పైన ఉంది.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**రామగిరి ప్రభాతవార్త**



గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రామగిరి మండలం నాగ పెల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ మంగళవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను వారు కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, తాటి శ్రీనివాస్ ,కొండవేన ప్రభాకర్ పాల్గొన్నారు.

## చేతి పంపునకు మరమ్మత్తులు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఖమ్మంపల్లిలోని 6వ వార్డు గొల్లవాడలో చేతి పంపు గత కొంత కాలంగా పని చేయకపోవడంతో స్థానికులు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులతో స్పందించి వార్డు సభ్యురాలు వేల్పుల మణీశ్వరీ శ్రీశైలం మంగళవారం మరమ్మత్తులు చేయించి, చేతి పంపును పునరుద్ధరించారు. దీంతో వార్డు సభ్యురాలుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం

**రామగిరి, ప్రభాతవార్త:**



రామగిరి మండలం పన్నూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ చిందం మహేష్ చొరవతో పరిష్కరించారు. పాఠశాలలోని హ్యాండ్ బోరింగ్ చెడిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ మహేష్, మంగళవారం స్వయంగా దగ్గరుండి హ్యాండ్ బోరింగ్ మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. దీంతో పాఠశాలలో తాగునీటి సౌకర్యం పునరుద్ధరించబడింది. తక్షణమే స్పందించి సమస్యను తీర్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గుగులోత్ ప్రేమలత, గ్రామపంచాయతీ సిబ్బంది చిందం శంకర్, మోత్కూరు సాయి, శంకర్, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం.



**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లి, అలాగే హరిపురం గ్రామాలలో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ప్రత్యేక పసుపు వైద్య శిబిరాన్ని నిర్వహించినారు పిట్టల ఎల్లయ్య పల్లి లో పశువులకు చూడి పరీక్షలు చేసి దూడలకు నట్టల నివారణ మందులు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు హరిపురం గ్రామంలో పశువులకు గర్భ కోశ చికిత్స, చర్మ వ్యాధులు, నట్టల నివారణకు, గాలికుంటు వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేసి లబ్బి స్కిన్ వ్యాధి నివారణ చర్యలు చేపట్టారు పిట్టల ఎల్లయ్య పల్లెలో సర్పంచ్ పిట్టల రవికుమార్, పశు వైద్యాధికారి మల్లేశం, డాక్టర్ అరుణ, డాక్టర్ సుమన్ ,డాక్టర్ ప్రశాంత్ ,జె వివో ఆగ్నేష్ గోపాలమిత్ర మహేష్ ,నాగరాజు పరిపురంలో సర్పంచ్ గారవేణి విజయ నాగరాజు యాదవ్, డాక్టర్ రాధాకృష్ణ రావు, డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ స్వాతి, డాక్టర్ సునీత, గోపాలమిత్ర భూపతి ప్రవీణ్ తో పాటు పాలకోన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఓదెల మల్లన్న బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి13న స్వామి వారి కళ్యాణం, ఫిబ్రవరి15 న మహాశివరాత్రి కి సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం శివపల్లి గ్రామంలోని తమ స్వగృహంలో దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల దేవస్థానం అభివృద్ధికి పక్క ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు తెలంగాణలోని అతిపెద్ద శైవ క్షేత్రాల లో ఒకటైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తురులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో సదయ్య, డైరెక్టర్లు జంగం కొమురయ్య, కోదాటి మనోహర్ రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, తీర్థాల రాజారాం, ఈరవేన రవికుమార్, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంట రమేష్, సామల యమున, ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ ధూపం వీరభద్రయ్య, అర్చకులు అభిషేక్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, భక్త బృందం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.